TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

manchithanamjournalist.online

మంగళవారం, జూలై 28 2026, సంపుటి : 03 సంచిక : 12 - పేజీలు - 8 వెల : 5 రూ/..




### కేసీఆర్.. సింగరేణికి తీరని

# ద్రోహం చేశారు



**న్యూఢిల్లీ, జులై 27:** దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ( కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ స్థానం నుంచి

# తొలగించండి


- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ
- హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌కు ఆదేశం
- కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం సరికాదన్న హైకోర్టు
- హైకోర్టుకు క్షమాపణలు చెప్పిన రంగనాథ్



**హైదరాబాద్ :**హైడ్రా కమిషనర్ స్థానం నుంచి రంగనాథ్ ను తప్పించాలని హైకోర్టు ఆదేశించింది. సెక్రటరీ స్థాయి అధికారితో ఆ స్థానాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారంలో ఈ మేరకు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లోతుకుంటలోని సర్వే నెంబర్ 1, 2 లలో ఉన్న 40 ఎకరాల భూములు శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ స్వాధీనంలో ఉన్నాయి. ఈ భూముల్లో హైడ్రా జోక్యం చేసుకొని ఫెన్సింగ్ వేసిందని, కోర్టు ఉత్తర్వులున్నవ్పటికీ లెక్కచేయకుండా హైడ్రా వ్యవహరిస్తోందని శాంతాశ్రీరామ్ కంపెనీ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ పై వరుస విచారణలు చేపట్టిన హైకోర్టు వాదనల సందర్భంగానూ పలు కీలక వ్యాఖ్యలు చేసింది.అరెస్ట్ చేయాలని ఆదేశిస్తాం : ఈ నెల 20వ తేదీన శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఎండీ నరసయ్య కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. 40 ఎకరాల భూమి శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకే చెందుతుందని కోర్టు ఉత్తర్వులున్నప్పటికీ హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేశారని కోర్టుకు తెలిపింది. 20వ తేదీ జరిగిన విచారణ సందర్భంగా హైడ్రాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణకు పాల్పడినందుకు రంగనాథ్?ను అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకు రావాల్సిందిగా డీజీపీని ఆదేశిస్తామని పేర్కొంది. సాయంహాజరవుతారని హైడ్రా తరఫు న్యాయవాది కోర్టును కోరడంతో అంగీకరించింది. ఆ మేరకు రంగనాథ్ హాజరయ్యారు.

### వ్యవసాయ రంగంపై

# ఎల్‌నినో ప్రభావం




ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్‌నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు, రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనే దానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు.విద్యార్థులకు సైకోమెట్రిక్ టెస్టులు : చదువులో టాపర్ అయిన రంపచోడవరం విద్యార్థి శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకోమెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ప్రధాని ఏపీ పర్యటనపై సమీక్ష : మరోవైపు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో సమావేశం నిర్వహించారు.

### హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా

# రేవంత్ సర్కార్



**హైదరాబాద్, జులై 27:**
హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని అభిప్రా యపడింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

### బడా బాబుల జోలికి

# వెళ్లని హైడ్రా



**హైదరాబాద్, జులై 27:**
రాష్ట్రంలో హైడ్రాను నిషేధిస్తే పేదల ఇళ్లు సురక్షితంగా ఉంటాయని తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, ఎంఐఎం కనుసన్నల్లో హైడ్రా నడిచిందని విమర్శించారు. ఫాతిమా కాలేజీ, బడాబాబుల జోలికి హైడ్రా వెళ్లలేదని గుర్తు చేశారు. తొలి నుంచి పేదల ఇళ్లే హైడ్రా టార్గెట్ చేసిందని మండిపడ్డారు. హైడ్రాను రద్దు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు.లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థాయిలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది.హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని తేల్చి చెప్పింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాలను ప్రతిపక్షాలు , బీజేపీలు స్వాగతించాయి.

### యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై

# మంగళవారమే చర్చ



**న్యూ ఢిల్లీ :** పబ్లిక్ పరీక్షల్లో అక్రమాల నిరోధానికి రూపొందించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై జరిగిన ఆందోళనల్లో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసినందుకు హోంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు నినాదాల మధ్య బిల్లును సభ ముందుకు తీసుకొచ్చింది. అయితే విపక్షాల నిరసనలతో ఎలాంటి చర్చ జరగనుండానే ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధికార, విపక్ష సభ్యులతో చర్చించి సయోధ్య కుదిర్చారు. దీనితో మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలను లీక్ చేసే వారిని కఠినంగా శిక్షించడమే లక్ష్యంగా కేంద్రం పరీక్షల్లో అక్రమాల నిరోధక చట్ట సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టింది. విపక్ష సభ్యుల ఆందోళన మధ్య కేంద్రమంత్రి జితేంద్రసింగ్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా చట్టంలో కీలక సవరణలు ప్రతిపాదించినట్లు తెలిపారు. అయితే విపక్షాలు నిరసన కొనసాగించడం వల్ల చర్చ సాధ్యపడలేదు. ఈ క్రమంలో సభ మొదట 12 గంటలకు తర్వాత 2గంటలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాత కూడా విపక్షాలు ఆందోళన కొనసాగించగా స్పీకర్ అధికార, విపక్ష సభ్యులకు 3 గంటలు సమయం ఇచ్చారు. విభేదాలు పరిష్కరించుకోవాలని కోరుతూ సభను సాయంత్రం ఐదు గంటలకు వాయిదా వేశారు.బిల్లును సభలో ప్రవేశపెట్టి చర్చించేందుకు సభ్యులు సహకరించాలని రాజ్యసభ ఉపాధ్యక్షుడుహరివంశ్ సింగ్ కోరినప్పటికీ విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించారు. ఈ క్రమంలో సభ సాయంత్రం 5గంటల 15 నిమిషాలకు వాయిదా పడింది. తిరిగి సమావేశమైన తర్వాతచర్చకు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విపక్షాలను మరోసారి కోరారు.

# గ్లోబల్ పాస్‌పోర్ట్ ఇండెక్స్ నంబర్1



**న్యూ ఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా పాస్‌పోర్ట్‌ల బలాన్ని అం చనా వేసేటువంటి గ్లోబల్ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2026 జాబితా విడుదలైంది. ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌గా స్వీడన్ నిలవగా, భారత్ మాత్రం ఒక స్థానం కోల్పోయి 125వ ర్యాంకుకు చేరింది. గతేడాది భారత్ 124వ స్థానంలో ఉండేది. గ్లోబల్ సిటిజన్ సొల్యూషన్స్ విడుదల చేసిన ఈ నివేదికలో మొత్తం 197 దేశాలు, భూభాగాల పాస్‌పోర్ట్‌లను విశ్లేషిం చారు. ప్రయాణ స్వేచ్ఛ, పెట్టుబడి అవకా శాలు, జీవన నాణ్యత అనే 3 ప్రధాన విభా గాల కింద మొత్తం 14 సూచికల ఆధారంగా ర్యాంకింగ్స్ రూపొందించారు. 2026 ఇండెక్స్‌లో 96.05 పాయింట్లతో స్వీడన్ అగ్రస్థానంలో నిలిచింది.

### విద్యార్థుల పట్ల మోదీ సర్కార్ అత్యంత క్రూరంగా

# ప్రవర్తిస్తోంది”



**న్యూ ఢిల్లీ :**విద్యార్థి లోకం పట్ల మోదీ సర్కార్ అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వివిధ రాష్ట్రాల్లో విద్యార్థుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం ఏకే-47, పెల్లెట్ గన్స్‌లతో సహా పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను ఉపయోగిస్తోందని ఎక్స్ వేదికగా ఆరోపించారు. ”మొత్తం వ్యవస్థే విద్యార్థులకు వ్యతిరేకంగా అత్యంత కూరంగా వ్యవహరిస్తోంది. బిహార్?లో నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47 బుల్లెట్లతో కాల్పులు జరిగాయని, వందలాది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఆర్‌లు నమోదు చేశారని వార్తలు వస్తున్నాయి. దిల్లీలో విద్యార్థులపై పెల్లెట్ గన్స్‌తో కాల్పులు జరిపారు. ఉత్తరప్రదేశ్, బంగాల్, బిహార్, దిల్లీ- ఎక్కడైనా సరే ఇదే పద్ధతి కొనసాగుతోంది. మిస్టర్? మోదీ, విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయమని, వారిని విడుదల ఏమైంది? దానికి బదులుగా విద్యార్థులపై ప్రాణా ంతక దాడులు చేస్తున్నారు. క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. నేను ఇంతకు ముందే చెప్పాను, ఈ ప్రభుత్వానికి నిజాయితీ లేదని. నిజమైన సంస్కరణలు చేయడం వీరి వల్ల కాదు. వారు తమ మాటల నుంచి వెనక్కి తగ్గు తారు. విద్యార్థుల గొంతును నొక్కడానికి అన్ని రకాల ట్రిక్కులను ఉపయోగిస్తారు. మిస్టర్ మోదీ, దేశంలోని విద్యార్థులు అందరికీ క్షమాపణ చెప్పండి. విద్యార్థులపై కాదు, వారిపై దాడి అణచివేసిన వారిపై చర్యలు తీసుకోండి. “

మంగళవారం,
జూలై 28 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక



# నక్కర్తలో జల సిరి ఫామ్ పాండ్స్, పంట కుంటలపై గ్రామసభ



**మంచితనం జర్నలిస్ట్ యాచారం :**
మేడిపల్లి నక్కర్త గ్రామపంచాయతీలో రైతువేదికలో జల సిరి ఫామ్ పాండ్స్, పంట కుంటలపై గ్రామసభ నిర్వహణ
మేడిపల్లి నక్కర్త గ్రామపంచాయతీ పరిధిలో గౌరవ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ గారి ఆధ్వర్యంలో ఈరోజు రైతువేదికలో జల సిరి ఫామ్ పాండ్స్, పంట కుంటల ఏర్పాటుపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులకు ఉపయోగకరంగా ఉండే జల సంరక్షణ పనులు, ఫామ్ పాండ్స్, పంట కుంటల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు. గ్రామసభ అనంతరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ డైరెక్టర్ మొక్కపల్లి స్వరూప మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వీణా రాధారాణి గారు, పంచాయతీ సెక్రటరీ శ్రీలత, గ్రామ వార్డు సభ్యులు ఆడాల శ్రీకాంత్, ఎరుకల జ్యోతి, అండెకార్ అనిల్, బూరె కలమ్మ, ఆలంపల్లి మహేష్, వంగూరి మనోహర్, కలకొండ పద్మ, ముచ్చర్ల సంపత్, వంగూరు జంగయ్య, నల్లల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.270 కోట్లతో రహదారి అభివృద్ధి పనులు

**కొంపల్లి--బహదూర్‌పల్లి రోడ్డు విస్తరణ, గండిమైసమ్మ--మియాపూర్ రహదారి నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష**





**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.270 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న కీలక రహదారి అభివృద్ధి పనులను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు గారు పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారితో కలిసి సంబంధిత అధికారులతో రహదారి పనులపై సమీక్ష నిర్వహించారు. కొంపల్లి--బహదూర్‌పల్లి రోడ్డు విస్తరణ పనులకు రూ.130 కోట్లు, గండిమైసమ్మ--మియాపూర్ రహదారి నిర్మాణ పనులకు రూ.140 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మంత్రి శ్రీధర్ బాబు గారు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, గత దశాబ్ద కాలంగా అటవీ శాఖ అనుమతులు లభించక ఈ రహదారి పనులు నిలిచిపోయాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అవసరమైన అనుమతులు త్వరితగతిన లభించేలా చర్యలు తీసుకుని పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలిసి రెండు రహదారి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, పనుల వివరాలను పరిశీలించారు. ఈ రహదారి అభివృద్ధి పనులు పూర్తయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని అధికారులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు, జిల్లా కలెక్టర్ మను చౌదరి గారు, జవీజ కమిషనర్ సృజన గారు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మేడ్చల్ జిల్లా ఐఐజ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంత్ రెడ్డి గారు, భూపతి రెడ్డి గారు, బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 విజేత పవర్ స్ట్రైకర్స్

- బాలకృష్ణ సారథ్యంలో వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా పవర్ స్ట్రైకర్స్ ఘనవిజయం
- వికెట్ కీపింగ్‌లో నాగబాబు మెరుపులు... టోర్నీ బెస్ట్ కీపర్‌గా ప్రశంసలు
- అత్యధిక పరుగులతో వినోద్, అత్యధిక వికెట్లతో దుర్గారావు సత్తా!
- ఆల్‌రౌండర్ నరసింహ కీలక ప్రదర్శనతో జట్టు విజయాలకు బలమైన అండ
- బండమందారంలోని శ్రీ వాసుదేవ క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా ముగిసిన ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్--2 వేడుకలు






**(కుత్బుల్లాపూర్**
బండమందారంలోని శ్రీ వాసుదేవ క్రికెట్ గ్రౌండ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ (ఈపీఎల్) సీజన్--2 ఘనంగా ముగిసింది. శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నీలో ఐదు జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీపడి అభిమానులకు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లను అందించాయి. చివరికి బాలకృష్ణ నాయకత్వంలోని పవర్ స్ట్రైకర్స్ జట్టు అద్భుత సమిష్టి ప్రదర్శనతో వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది. లీగ్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించిన పవర్ స్ట్రైకర్స్ జట్టు ఎనిమిది పాయింట్లతో పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. అత్యుత్తమ నెట్ రన్‌రేట్ నమోదు చేసిన ఈ జట్టు అనంతరం జరిగిన నాకౌట్ దశలోనూ అదే జోరును కొనసాగించింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం చెలాయించి టోర్నీ మొత్తం ఒక్క ఓటమి కూడా లేకుండా విజేతగా అవతరించింది. టోర్నీలో మన్నే స్ట్రైకర్స్--11 జట్టు రన్నరప్‌గా నిలవగా, ద ఎలైట్స్ ఆఫ్ ఎలిగేన్స్, ఫియర్‌లెస్ వారియర్స్ (ఎంపీటీ), రాక్ స్టార్స్ జట్లు కూడా పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి మ్యాచ్‌ను ఆసక్తికరంగా మార్చాయి. జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోటీ ప్రేక్షకులను చివరి బంతి వరకు ఉత్కంఠలో ముంచెత్తింది. పవర్ స్ట్రైకర్స్ విజయానికి ఆటగాళ్ల సమిష్టి కృషే ప్రధాన బలంగా నిలిచింది. ఆల్‌రౌండర్ నరసింహ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో కీలక ప్రదర్శన చేసి జట్టు విజయాల్లో ప్రధాన పాత్ర పోషించాడు. వినోద్ టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా నిలవగా, దుర్గారావు అత్యధిక వికెట్లు పడగొట్టి బౌలింగ్ విభాగంలో తన సత్తాను చాటుకున్నాడు. ఇక వికెట్ల వెనుక నాగబాబు ప్రదర్శించిన చురుకుదనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెరుపువేగంతో చేసిన స్టంపింగ్స్, అద్భుత క్యాచ్‌లు, ఖచ్చితమైన వికెట్ కీపింగ్‌తో ప్రేక్షకులు, నిర్వాహకులు, సహచర ఆటగాళ్ల ప్రశంసలు అందుకున్న ఆయన టోర్నీ అత్యుత్తమ వికెట్ కీపర్ అవార్డును దక్కించుకున్నాడు. పవర్ స్ట్రైకర్స్ వరుస విజయాల్లో నాగబాబు పాత్ర విశేషమని క్రీడాభిమానులు కొనియాడారు. టోర్నీ మొత్తం యువ క్రికెటర్ల ప్రతిభ, జట్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ, క్రీడాస్ఫూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి మ్యాచ్ చివరి బంతి వరకు ఉత్కంఠ రేకెత్తించడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఇలాంటి టోర్నీలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు. టోర్నీని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకుడు శ్రీనివాస్ యాదవ్తో పాటు కమిటీ సభ్యులను పాల్గొన్న జట్లు, క్రీడాకారులు, అభిమానులు అభినందించారు. భవిష్యత్తులో ఎలిగేన్స్ ప్రీమియర్ లీగ్ను మరింత ఉన్నత స్థాయిలో నిర్వహించి యువ క్రీడాకారులకు జాతీయ స్థాయి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# ఈఎస్ఐ ఆస్పత్రి కోసం కేంద్ర మంత్రి మన్సుఖ్ ను కలిసిన మంత్రి వివేక్,ఎంపీ వంశీకృష్ణ

**పెద్దపల్లి,జులై 27**



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రామగుండం ప్రాంత ప్రజలు ముఖ్యంగా సింగరేణి కార్మికుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ను కలిసి రామగుండం ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో సుమారు ?150 కోట్లతో రామగుండం ఈఎస్ఐ ఆస్పత్రి ప్రాజెక్టుకు ఆమోదం లభించి,టెండర్ దశ వరకు వెళ్లినప్పటికీ అనంతరం పనులు నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పునరుద్ధరణకు సంబంధించి సమగ్ర వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. కేంద్ర మంత్రి ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడంతో వేలాది మంది సింగరేణి కార్మికులు,ఈఎస్ఐ లబ్ధిదారులు మెరుగైన వైద్య సేవల కోసం ఇబ్బందులు పడుతున్నారని,అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం అత్యవసరమని ఎంపీ వంశీకృష్ణ కేంద్ర మంత్రికి వివరించారు. ఈ ఆస్పత్రి నిర్మాణం ప్రారంభమయ్యే వరకు తాను నిరంతరం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూ రామగుండం ప్రజలకు మరియు సింగరేణి కార్మికులకు న్యాయం జరిగేలా పోరాటాన్ని కొనసాగిస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు."రామగుండం ప్రజల ఆరోగ్య హక్కు కోసం,సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఈ ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు మా ప్రయత్నాలు ఆగవు" అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.

# గ్రామపంచాయతీలో నాలుగు రకాల చెత్త వేరు చేసే విధానం పై అవగాహన...!





**బచ్చన్నపేట, జూలై 27:**
బచ్చన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు నాలుగు రకాల చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరూ తడి చెత్త, పొడి చెత్త, గృహ ప్రమాదకర చెత్త, శానిటరీ చెత్తలను వేర్వేరుగా సేకరించి నిర్వహించే అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇంటి చెత్తను రోడ్లపై, కాలువల్లో లేదా ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా, గ్రామపంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్‌కే అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన, స్వచ్ఛమైన బచ్చన్నపేట నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రం హెడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ ఎన్ అశోక్



**హైదరాబాద్ జూలై 27** ఉస్మానియా విశ్వవిద్యా లయం రాజనీతి శాస్త్ర విభాగనీ కి హెడ్ గా బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ శ్రీలత మేడంకు పూల మొక్క ను అందించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకు న్న డాక్టర్ ఎం అశోక్ ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కురిషిద్ మియా ..డాక్టర్ వెంకటేశం కల్తి. ఎర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A4111
మంచితనం
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక

మంగళవారం,
జూలై 28 2026



# రాజ్యాంగ స్ఫూర్తితోనే విధులు నిర్వర్తిస్తున్నా రంగనాథ్

**హైదరాబాద్:** రాజ్యాంగ స్ఫూర్తితోనే తాను విధులు నిర్వర్తిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఆర్టికల్ 21, 48లా ప్రకారమే ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ చేస్తున్నట్లు ఆయన వివరించారు. నిజాయితీ, నిర్భయంతో పనిచేయడమే హైడ్రా ధైర్యం అని అభివర్ణించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హైదరాబాద్‌లో స్పంది ంచారు.ఇప్పటి వరకు రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలిపారు. 6 చెరువులను పూర్తిగా పునరుద్ధరించాం.. 20 చెరువుల పనులు కొనసాగుతున్నాయని వివరించారు. వేల ఎకరాల ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగి ంచామని అన్నారు. బడా భూ కబ్జాదారులపై చర్యల వల్లే హైడ్రాపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. ల్యాండ్ మాఫియా తప్పుడు సమాచారంతో కోర్టులను తప్పు దోవ పట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.లోతుకుంటలో రూ. 10 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడామని హైడ్రా కమి షనర్ వివరించారు. అనుమతులు లేకుండా హెరిటేజ్ గుట్టలను బ్లాస్టింగ్ చేశారని విమ ర్శించారు. స్థానికుల ఫిర్యాదుతోనే హైడ్రా చ ర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ భూమి ని ఆక్రమించిన వారే తనపై కోర్టు ధిక్కరణ కేసులు




వేశారని పేర్కొన్నారు.తనపై మొత్తం 63 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కేసులన్నింటినీ చట్టపరంగా ఎదుర్కుంటానని స్పష్టం చేశారు. ఈ కేసుల వెనుక భూ కబ్జాదారులే ఉన్నారని ఆరోపించారు. కోర్టులపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వం ఏ బాధ్యత అప్పగించినా 100 శాతం ఫలితాలు ఇస్తానని రంగనాథ్ చెప్పుకొచ్చారు. చెరువులు, పార్కులతోపాటు ప్రభుత్వ భూముల రక్షణే తమ లక్ష్యమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు.

లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగ ్నాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై విధంగా స్పందించారు

# ల్యాండ్ మాఫియా కోర్టులను తప్పుదోవ పట్టిస్తోంది కేసులను న్యాయపరంగానే ఎదుర్కొంటా

**హైదరాబాద్:** హైకోర్టు వ్యాఖ్యలపై స్పదించిన రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా తాను వందల ఎకరాల ప్రభుత్వ భూములను ధైర్యంగా కాపాడానని రంగనాథ్ తెలిపారు. తన నేతృత్వంలో ఇప్పటివరకూ రూ.1.50లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను కాపాడామని, ఆరు చెరువులను పునరుద్ధరించామని ఆయన చెప్పారు. అయితే.. ల్యాండ్ మాఫియా, కబ్జా దారులు కోర్టులను తప్పు దోవ పట్టిస్తున్నారని రంగనాథ్ ఆరోపించారు.తాజాగా వివాదానికి కేంద్రమైన లోతుకుంట భూమిని శాంతా శ్రీరామ్ అనే స్థిరాస్థి సంస్థ కొట్టేయాలని చూసిందని, ఆ భూమి విలువ సుమారు రూ.10 వేల కోట్లు ఉంటుందని రంగనాథ్ పేర్కొన్నారు. ఆ సంస్థ వాళ్లు అనుమతి లేకుండా హెరిటేజ్ గుట్టలను ధ్వంసం చేస్తున్నారని, పలు సంఖ్యలో చెట్లను నిర్ధాక్షిణ్యం గా నరికేశారని ఆయన తెలిపారు. సేవ్ ది రాక్స్, పర్యావరణ సొసైటీ ఫిర్యాదుతో హైడ్రా రంగంలోకి దిగిందని పేర్కొన్న రంగనాథ్ తనపై ఉన్న 63



కోర్టు ధిక్కరణ కేసులు కబ్జాకోరులు వేసిన వేనని స్పష్టం చేశారు. అంతేకాదు తనకు న్యాయస్థానాలు, చట్టాలపై పూర్తి గౌరవం, నమ్మకం ఉందని, తనను తొలగించాలని హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై చట్టపరంగానేపోరాడుతానని రంగనాథ్ వెల్లడించారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు గోసుల శ్రీనివాస్ యాదవ్



**హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పురాష్ట్ర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని తెలంగాణ బస్తీ జేఏసీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. ఈ తీర్పుతో న్యాయవ్యవస్థ మీద ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అమాయక ప్రజలపై అక్రమ కూల్చివేతలు, అధికార దుర్వినియోగం చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజలకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, న్యాయపరమైన అవకాశాలు కల్పించకుండా ఇళ్లను, వ్యాపారాలను కూల్చి వేయడం చట్టబద్ధ పాలన కాదని అన్నారు.

హైడ్రా కమిషనర్‌పై నమోదైన 63 కోర్టు ధిక్కరణ కేసులే ఆయన విధానానికి అద్దం పడుతున్నాయని తెలిపారు. న్యాయస్థానాల ఆదేశాలను సైతం పట్టించుకోకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి అధికారి న్యాయస్థానాల ఆదేశాలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరును హిట్లర్ పాలన నుంచి ప్రేరణగా తీసుకున్నట్లు గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రజలు మరచిపోలేదని అన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాలు కూడా అదే నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో భయపెట్టి పాలించడం కాదు, చట్టబద్ధంగా పరిపాలించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు.ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని మున్సిపల్ శాఖ పరిధిలోనే హైడ్రా పని చేస్తున్నందున, హైకోర్టు తాజా వ్యాఖ్యలు నేరుగా ప్రభుత్వ పనితీరుపై వచ్చిన తీవ్రమైన హెచ్చరికగా పరిగణించాలని అన్నారు. లోతుకుంట, బహదూర్‌గూడ, అమీన్‌పూర్‌తో పాటు పలు ప్రాంతాల్లో హైడ్రా చర్యల వల్ల వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డారు.

హైడ్రా వ్యవస్థను అడ్డంగా పెట్టుకుని రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే చర్యలు తీసుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితుల ఫిర్యాదులను స్వీకరించి, చట్టవిరుద్ధంగా జరిగిన కూల్చివేతలపై బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వీబీజీ రాంజీ పథకం ఉద్యోలకు జీతాలు ఇప్పించాలి నాగిరెడ్డిపేట ఫీల్డ్ అసిస్టెంట్లు




**నాగిరెడ్డిపేట :** వీబీజీ రాంజీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలిప్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు నాగిరెడ్డిపేట ఎంపీడీవో గంగాధర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ మండలం లోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ పథకంలో ఉన్న పను లతో పాటు ఇందిరమ్మ ఇల్లు, ఫొటో క్యాప్చర్, ఉపాధి కూలీల అటెండెన్స్, వనమహోత్సవం లాంటి అదనపు పనులు నిర్వర్తిన్నామని చెప్పారు. కానీ తమపై అదనపు పనుల భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .అంతేకా తమకు సమయానికి జీతం ఇవ్వడం లేదని, ఇప్ప టికైన తమకు ప్రతీ నెలా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సోమవారం నిర్వహించిన తమ శాఖ సమీక్ష సమావేశం బహిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తమకు మూడు నెలల జీతం రాలేదని, దీంతో తమ కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బీమా అమలు చేయాలని బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ కార్మికుల ధర్నా



**తాండూర్ :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నానిర్వహించా రు.యూనియన్ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ దారులకు 2024 ఒప్పందం ప్రకారం 70 ఏళ్లలోపు పెన్షనర్లకు రూ. 30 లక్షల ప్రమాద బీమా. రూ. 10లక్షల సహజ మరణ బీమా కల్పించడంలో బ్యాంక్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా యూనియన్ బ్యాంక్ యజమాన్యం సింగరేణి రిటైర్డ్ బొగ్గు పెన్షన్ దారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం, పది రోజుల్లోగా తమకు బీమా సౌకర్యం కల్పించకపోతే జిల్లా వ్యాప్తంగా కుటుంబాలతో సహా శాంతియుతంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అసం రాజయ్య, తగరం రాజన్న, తోటపెల్లి ఎల్లయ్య, దేవరకొండ మౌగిలి, కే దుర్గా స్వామి, కే లక్ష్మి, ఎర్రయ్య, సీ రాయలింగు, ఎడ్ల గొంతయ్య, మాదారం, తాండూర్, తంగళ్ళపల్లి, కొత్తపల్లి, కొత్త గుడిసెలు వివిధ ప్రాంతాలకు చెందిన సింగరేణి రిటైర్డు కార్మికులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు



**జోగులాంబ గద్వాల :** రైతులపై ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది . వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇంకా సరైన వర్షం కురవక పోవడంతో రైతులు నానా తంటాలు పడుతున్నారు. వరికి బదులు ప్రత్యామ్నయ పంటలు సాగుచేయాలని ప్రభుత్వం వివరించడంతో అనేక చోట్ల పత్తి, ఇతర వాణిజ్య పంటలవైపు మళ్లారు.అయితే వేసుకున్న పంటలను కాపాడుకు నేందుకు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తూ నిరాశకు లోనవుతున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలో రైతు సాగు చేసి న పత్తి పంట ఎండిపోతుండడంతో రైతు కూలీలతో పత్తిమొక్కలకు నీరు పోయిస్తూ పం టను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. సమీ పంలోని నీటి వనరులున్న ప్రాంతానికి వెళ్లి బకెట్లు, బిందెల సహాయంతో నీళ్లు తీసుకొచ్చి ప్రతి మొక్కకు పోయిస్తున్నారు.

# లిఫ్ట్ మోటార్లను ఆన్ చేసి నీటిని రిజర్వాయర్‌లో నింపాలి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ :** జూరాల ప్రాజెక్టు కు 27, 200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్, మోటార్లను ఎందుకు ప్రారంభించడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ( డిమాండ్ చేశారు.జూరాల ప్రాజెక్టులో ఇప్పటికే 7.1 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి చేరుకుందని వెల్లడించారు. మరికొద్ది గంటల్లో గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని వివరించారు. పాలమూరు రైతుకు నీళ్లు అందించకుండా, ఆ నీటిని శ్రీశైలం ద్వారా ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడుకు వెళ్లేలా చేయడానికే పంపులను ఆన్ చేయడం లేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని, వరదొచ్చినప్పుడు నీటిని ఎత్తిపోయ కుండా కిందికి జారవిడుస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కంటే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు.తక్షణమే భీమా-1లోని భూత్‌పూర్ (1.3 టీఎంసీ), సంగంబండ (3.3 టీఎంసీ), భీమా-2లోని శంకర సముద్రం (1.8 టీఎంసీ), రంగసముద్రం (1.9 టీఎంసీ), నెట్టెంపాడు.

ఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి (1.2 టీఎంసీ) విడుదల చేసి నింపాలని కోరారు.ర్యాలంపాడు (4 టీఎంసీ), అలాగే కోయిల్‌సాగర్ (1.5 టీఎంసీ) రిజర్వాయర్లను నింపేందుకు వెంటనే మోటార్లను ప్రారంభించాలని, జూరాల ఎడమ, కుడి కాలువలకు పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్ సీతక్క



**హైదరాబాద్ :** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మంత్రి సీతక్క యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేటీఆర్ డాక్టర్లతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంసభ్యులను పరామర్శించిన కేటీఆర్, మంత్రి సీతక్క వారిలో మనోధైర్యాన్ని నింపారు. కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.

## జర్నలిస్టుల పిల్లలకు రాయితీ విద్యను అందించాలి

### టీయూడబ్ల్యూజేహెచ్-143 జాతీయ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్


**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజేహెచ్-143 నేషనల్ కౌన్సిల్ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ అంకరి ప్రకాష్, టెంజు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ విజ్ఞప్తి చేశారు. టీయూడబ్ల్యూజేహెచ్-143 ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో దాదాపు 500 మంది వరకు అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని, మరో 200 వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. కాగా వారి పిల్లలందరికీ రాయితీపై విధ్యను పొందే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలు ఒకరికి పూర్తి ఉచితంగా మరొకరికి 50శాతం రాయితీ విద్యను అందించారని, కానీ ఈ ఏడాది జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు.

జర్నలిస్టుల విజ్ఞప్తిని సావదాణంగా ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. కలెక్టర్, పెదపల్లి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కోయ శ్రీహర్ష జర్నలిస్టుల అక్రిడేషన్ తో పాటు, జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా ఉండడం పట్ల జర్నలిస్టుల తరపున జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.కలెక్టర్ సానంబుద్ధితో ఉండటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



# తిరుపతిలో కరోనా కలకలం
## తొలి కేసు నమోదు



**తిరుపతి:** ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి లో కరోనా కలకలం రేపింది. తిరుపతి అర్బన్ ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలికి కోవిడ్ పాజిటివ్‌గా తేలడంతో తిరుపతిలో మొదటి కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా తీవ్ర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రిలో చేర్పించగా.. జూలై 23న నిర్వహించిన పరీక్షల్లో కరోనా నిర్ధారణ అయ్యింది. అయితే ఆమె కుటుంబసభ్యులకు జరిపిన పరీక్షల్లో ఎలాంటి వైరస్ లక్షణాలు లేవని వైద్యారోగ్య శాఖ స్పష్టంచేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కూడా కేసుల సంఖ్య పెరుగుతోంది. శనివారం ఒక్కరోజే ఏపీలో మరో 10 మందికిపైగా కరోనా బారినపడ్డారు. దాంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 49కి చేరగా.. ప్రస్తుతం వివిధ ఆసుపత్రుల్లో 24 మంది చికిత్స పొందుతున్నారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొత్త కేసులు వెలుగుచూడగా... కృష్ణా, తిరుపతి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కో కేసు నమోదైంది. ఇప్పటివరకు రాష్ట్రంలో కరోనాతో నలుగురు మృతిచెందినట్లు వైద్యశాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. కేసుల సంఖ్య పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు.

### విషాదం ఏపీ సీఎంచే ప్రశంసలందుకున్న
# విద్యార్థిని ఆత్మహత్య



**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు పక్కనే కూర్చుని తన లక్ష్యాన్ని వివరించిన విద్యార్థిని 48 గంటల్లో ఆత్మహత్యచేసుకోవడం విషాదం నింపింది. ఈ ఘటనపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా రంపచోడవరం మండలం ఇర్లపల్లిలో పదో తరగతి చదువు తున్న ముగ్రం శివాని అనే విద్యార్థిని అమ్మమ్మ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది . అయితే ఆమె వద్ద సూసైడ్ నోట్ లభించినా కాని ఆత్మహత్యకు గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. తాను ఏదైనా సాధించి చూపాలని ఉందని, కాని చాలా బాధను అనుభవిస్తున్నానని లేఖలో పేర్కొంది. ఈనెల 24న రంపచోడవరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ గ్రామంలో పర్య టించి తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొని ప్రతి విద్యార్థికి రూ.15 వేలు మెగా పీటీఎం ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముగ్రం శివాని పాల్గొని తన కలలను వివరి ంచింది. తాను కష్టపడి చదివి వచ్చే సంవ త్సరానికి షైనింగ్ స్టార్ అవార్డును సొంతం చేసుకుంటానని వేదిక ద్వారా ప్రసంగించింది. అనంతరం ఆమెను చంద్రబాబు దగ్గరకు తీసుకుని ప్రశంసించారు. ఇది జరిగిన రెండు రోజులకు విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది . ఈ ఘటనపై ఏపీ సీఎం స్పందిస్తూ విద్యార్థిని మృతి తనను కలిచివేస్తోందని ఎక్స్‌లో పోస్టు చేశారు. విద్యార్థిని మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శివాని తండ్రి మురళీకృష్ణ హోటల్‌లో పనిచేస్తుండగా తల్లి సౌభాగ్యవతి గృహిణిగా ఉంది . పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు


### ఆకివీడు రామాలయానికి సుప్రీంకోర్టు అనుమతి
# వ్యతిరేక పిటిషన్ కొట్టివేత



**పశ్చిమగోదావరి జిల్లా** పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో ప్రతిపాదిత రామాలయ నిర్మాణానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఆలయ నిర్మాణాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో నిర్మాణానికి మార్గం సుగమమైంది. జిల్లా కలెక్టర్ జారీచేసిన నిరభ్యంతర పత్రం చట్టబద్ధమేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ప్రభుత్వ స్థలంలో నిబంధనల మేరకు ఆలయ నిర్మాణం చేపట్టడంలో ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నది. ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌లో బలంలేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ భూమిలో నిబంధనలకు అనుగుణంగా ఆలయం నిర్మించేందుకు అనుమతి ఇవ్వడంలో తప్పేమీ లేదని వెల్లడించింది. సుప్రీంకోర్టు తీర్పును స్థానికులు, భక్తులు స్వాగతించారు. ఆలయ నిర్మాణ పనులు ఇక వేగం పుంజుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ తీర్పు రామభక్తులకు ఆనందాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తంచేశారు. 'ఆకివీడులో రామాలయ నిర్మాణానికి సుప్రీం కోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. సత్యం గెలిచింది, ధర్మం గెలిచింది, శ్రీరాముడు గెలిచాడు, జై శ్రీరామ్' అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు.

# మంత్రి లోకేశ్‌ను కలిసిన
## మిషన్ శక్తిశాట్‌కు ఎంపికైన విద్యార్థిని

**అమరావతి:** 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ విద్యార్థిని కందుల జెస్సీ మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. మం త్రి నారా లోకేష్.. జెస్సీని అభినందించారు. జెస్సీకి అన్ని విధాల మద్దతుగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఏపీలో స్పేస్ సిటీ క్లస్టర్ అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలి పారు. అంతరిక్ష రంగంలో యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా మిషన్ శక్తిశాట్ పోస్టర్‌ను మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. జెస్సీ మాట్లాడుతూ.. 'అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రయోగాలతో అంతరిక్షంపై ఆసక్తి పెరిగింది. భవిష్యత్ లక్ష్యం ఏరోనాటికల్ ఇంజనీర్ కావడమే' అని అన్నారు.




**ఏపీ నుంచి ఏకైక విద్యార్థిని..**

ప్రపంచంలోనే తొలి ఆల్-గర్ల్స్ లూనార్ క్యూబ్‌శాట్ మిషన్ 'మిషన్ శక్తిశాట్'కు ఎంపికై కందుల జెస్సీ రికార్డు సృష్టించారు. భారత్ నుంచి ఎంపికైన 20 మంది బాలికల్లో జెస్సీ చోటు దక్కించుకుని.. ఈ ఘనత సాధించిన ఏకైక ఆంధ్రప్రదేశ్ విద్యార్థినిగా నిలిచారు. 108 దేశాల నుంచి సుమారు 12 వేల మంది బాలికలు ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోగా.. పలు దశల ఎంపిక ప్రక్రియ అనంతరం జెస్సీ తుది జాబితాలో స్థానం సంపాదించారు. ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం జిల్లాకే కాకుండా రాష్ట్రానికీ గర్వకారణంగా మారింది.

# చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి
# ఎందుకు చూపించరు మంత్రి సంధ్యారాణి

**అమరావతి:** సీఎం చంద్రబాబు రంపచోడవరం పర్యటనలో తన ప్రసంగంతో ఆకట్టుకున్న పదో తరగతి విద్యార్థిని ఎం. శివాని చనిపోవడం చాలా విషాదం కలిగించిందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి శివాని మృతిపై సోమవారం రాజధాని అమరావతిలో ఆమె స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో వేదికపై ఉత్సాహంగా మాట్లాడిన శివానీ ఇక లేదంటే నమ్మలేక పోతున్నానని అన్నారు. ఎంతో భవిష్యత్ ఊహించుకుని.. కలలుకన్న గిరిజన బిడ్డ ఇలా తనువు చాలించడం బాధాకరమని పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు బలం కావాలి.. కానీ బలహీనత కాకూడదని వ్యాఖ్యానించారు. కారణాలు ఏమైనా తన కలలు నిజం కాకుండానే విద్యార్థిని తనువు చాలించిందని చెప్పారు. ఈ విద్యార్థిని మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. జీవితంలో సమస్యలు, కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడాలని విద్యార్థులు, యువతకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచించారు. ఎవరూ ఒత్తిడి, నిరాశ, నిస్పృహలకు లోనుకా వొద్దని విద్యార్థులను కోరారు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. చనిపోవడానికి ఉన్న ధైర్యం బతకడానికి ఎందుకు చూపించరంటూ విద్యార్థులను ప్రశ్నించారు. బతికి ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. అల్లూరి మన్యం జిల్లాలో రంపచోడవరంలోని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శివాని 10వ తరగతి చదువు తోంది. జులై 24వ తేదీన రంపచోడవరంలో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శివాని.. తన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకుంది. వచ్చే ఏడాది షైనింగ్ స్టార్ అవార్డు తీసుకుంటానని సీఎంకు ఆమె ధీమాగా చెప్పింది. దీంతో ఆ విద్యార్థిని పిలిచి.. సీఎం చంద్రబాబు తన పక్కన కూర్చొ బెట్టుకున్నారు. శివాని మృతిపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆమె మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో కలహాల నేపథ్యంలో శివాని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.



# ఉపాధ్యాయ ఉద్యోగాల సృష్టికర్త చంద్రబాబే
## బొత్స వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి మంత్రి శ్రీనివాస్




**విజయనగరం:** పూర్తి అవాస్తవాలతో ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా.. యువతలో అపోహలు సృష్టించేందుకు గొడ్డలి పార్టీ ప్రయత్నిస్తోందని ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 9 సార్లు డీఎస్సీ నిర్వహించి..1.80 లక్షలకుపైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు సృష్టించారని గుర్తు చేశారు. సోమవారం విజయనగరంలో ఆయన మాట్లాడుతూ.. సమైక్యాంధ్రలోనూ, నవ్యాంధ్రలోనూ ఉపాధ్యాయ ఉద్యోగాల సృష్టికర్త అంటే ముందుగా గుర్తొచ్చే పేరు చంద్రబాబేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టి 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసి మాట నిలబెట్టుకుందని అన్నారు. డీఎస్సీపై వైసీపీ ప్రభుత్వం 230కి పైగా కేసులు వేసినా.. ప్రభుత్వం జవాబు పత్రాలు, ఫలితాలు, ఎంపిక అన్ని విషయాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచి.. తద్వారా పారదర్శకతను నిరూపించుకుందని వివరించారు. గత ప్రభుత్వంలో 8 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులు, యువతను మోసం చేసిందంటూ వైసీపీపై మంత్రి కొండపల్లి నిప్పులు చెరిగారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్‌ను వైసీపీ నేతలు ఎందుకు ప్రశ్నించరని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు వస్తున్నాయని అన్నారు.

గతంలో విద్యాశాఖ మంత్రిగా బొత్స సత్యనారాయణ పని చేశారని గుర్తు చేశారు. ఆయన ఆ స్థాయికి తగినట్లు మాట్లాడాలని సూచించారు. తక్షణమే మీ కామెంట్లు వెనక్కి తీసుకో వాలని బొత్సను మంత్రి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వోక్స్‌వ్యాగన్ లావాదేవీలతో బొత్స రాష్ట్రానికి పెద్ద మచ్చ తెచ్చారని.. దీంతో ఆ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ మహారాష్ట్రకు వెళ్లిందని వ్యాఖ్యానించారు. జిల్లాలో 583 మందికి గత డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చాయని.. పరీక్ష ఎంత పారదర్శకంగా జరిగిందో వాళ్లని అడిగితే చెబుతారని బొత్సకు చురకలంటించారు. మంగళవారం జరిగే మీ ధర్నాను ప్రజలు చీకొడతారన్నారు.

గత ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ పరీక్ష కూడా ఎందుకు నిర్వ హించలేదన్న ప్రశ్నకు ఏం చెబుతారని బొత్సను మంత్రి శ్రీనివాస్ నిలదీశారు.

### లిక్కర్ స్కాం కేసు చెవిరెడ్డి పిటిషన్‌ను
## తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చుక్కెదురైంది. ఏపీ లిక్కర్ స్కాంలో నిందితుడు దొడ్డా వెంకట సత్యప్రసాద్‌కు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. సోమవారం ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్‌లో పలు సందేహాలను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏమైనా సందేహాలుంటే సరైన సమయంలో తమ అభ్యంతరాలతో కోర్టును ఆశ్రయించవచ్చని ఆ వైసీపీ నేతకు ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే దొడ్డా వెంకట సత్యప్రసాద్‌ను అప్రూవర్‌గా మార్చి.. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఈ కేసులో ఇరికించాలని చూస్తున్నారంటూ ఆ పిటిషన్‌లో వైసీపీ నేత చెవిరెడ్డి ఆరోపించారు. దొడ్డా వెంకట సత్యప్రసాద్‌కు ఇచ్చిన ముందస్తు బెయిల్ కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పి) దాఖలు చేసిన విషయం విదితమే. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, దొడ్డా వెంకట సత్యప్రసాద్‌లను అప్రూవర్‌లుగా మార్చి.. తద్వారా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ని ఇరికించేందుకు కూటమి ప్రభుత్వంతోపాటు ఈ కేసు విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) కుట్ర పన్నుతున్నాయని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే.

# ఏపీలో మీ మార్ట్స్ ఎన్‌సీసీఎఫ్‌తో
# పౌరసరఫరాల శాఖ కీలక ఎంవోయూ



**అమరావతి:** ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించేందుకు ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వ నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్(చీజజఖీ)తో ఏపీ పౌరసరఫరాల శాఖ కీలక అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకుంది. ఢిల్లీలో పౌరసరఫరాల కమిషనర్ కన్నబాబు ఐఏఎస్, ఎన్‌సీసీఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అనీస్ జోసెఫ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,000 'మీ మార్ట్స్' ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఈ సేవలను ప్రారంభించనున్నారు. రేషన్ దుకాణాల ద్వారానే 'మీ మార్ట్స్' సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మార్ట్స్‌లో 70 రకాల నాణ్యమైన వినియోగ వస్తువులు పోటీ ధరలకు విక్రయించనున్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరల్లో అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1,000 'మీ మార్ట్స్' ఏర్పాటు ద్వారా వినియోగదారులకు మరింత ప్రయోజనం చేకూరనుంది.

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు
### మణిహారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అమరావతి:** గత రెండేళ్లలో ఉత్తరాంధ్ర, విశాఖలో వినూత్నమైన అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మీడియాతో మాట్లాడు తూ.. విశాఖను దేశంలో నంబర్-1 నగరంగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మణిహారంగా నిలవనుందని తెలిపా రు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తు న్నామని చెప్పారు. ప్రధాని సభకు వచ్చే ప్రజల రవాణా కోసం సుమారు 2 వేల బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా దింసా నృత్యంతో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలుకుతామని మంత్రి అన్నారు. భోగాపురం విమానాశ్రయ ప్రయాణికులకు సాధారణ బస్సు ఛార్జీలతోనే ఎలక్ట్రిక్ బస్సు సేవలను అందు బాటులోకి తీసుకొచ్చామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని... అందులో భాగంగా 1,400 కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. సీఎం ఆదేశాల మేరకు రాష్ట్రంలో దశలవారీగా మరో 1,050 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు.

మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
మంగళవారం, జూలై 28 2026


# దేశంలో త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్




దేశంలో త్వరలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రూ.10, రూ.20 విలువ కలిగిన ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రయోగాత్మకంగా పరీక్షిద్దామని భారత రిజర్వ్ బ్యాంక్ చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి చౌదరి లోక్‌సభ )లో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. ఈ ప్రయోగాల్లో భాగంగా రూ.10, రూ.20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుంది. భారతీయ వాతావరణ పరిస్థితుల్లో ఈ నోట్ల మన్నిక, పనితీరును పరిశీలించడమే ఈ క్షేత్రస్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగాలు విజయవంతమైతేనే వీటిని దేశవ్యాప్తంగా విస్తృతస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంపై తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే, ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రవేశపెడుతున్నంత మాత్రాన ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దుచేసే ప్రతిపాదన ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టంచేసింది. కాగితపు నోట్లతో పాటే పాలిమర్ నోట్లు కూడా సమాంతరంగా చెలామణిలో ఉంటాయని మంత్రి వివరించారు.సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయని, ఇవి సులభంగా పాడవవని ఆర్బీఐ పేర్కొన్నది. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన నోట్లు త్వరగా చిరిగిపోతుండటంతో వాటిని తరచూ మార్చాల్సి వస్తోంది. పాలిమర్ నోట్ల వినియోగంవల్ల ముద్రణ, నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# కాలు విరిగిందని ఆస్పత్రిలో చేరిన మహిళకు హార్ట్ సర్జరీ చికిత్స పొందుతూ మృతి



**హరియాణా:** హరియాణాలో వైద్యుల నిర్లక్ష్యానికి ఒక మహిళ ప్రాణం పోయింది. కాలు విరిగిందని ఆస్పత్రిలో చేరిన మహిళకు వైద్యులు హార్ట్ సర్జరీ చేశారు. అది కూడా కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే. సర్జరీ అనంతరం ఆ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన హరియాణాలోని పానిపట్‌లో జరిగింది. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన గుడ్డి దేవి అనే మహిళ హరియాణాలోని రమేష్ నగర్‌లో తన కుటుంబంతో కలిసి ఉంటోంది. ఆమె ఈ నెల 24న రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది.దీంతో ఆమెను చికిత్స కోసం పానిపట్లోని జీటీ రోడ్డులో ఉన్న పార్క్ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. ఆస్పత్రిలో చేర్పించారు. అయితే, ఆమె గుండెకు సర్జరీ చేసి, స్టంట్స్ వేసినట్లు మరుసటి రోజు వైద్యులు కుటుంబ సభ్యులకు చెప్పారు. అయితే, ఈ సర్జరీ గురించి ముందుగా కుటుంబ సభ్యులకు చెప్పలేదు. వారి అనుమతి కూడా తీసుకోలేదు. శస్త్రచికిత్స పూర్తైన తర్వాతే కుటుంబ సభ్యులకు ఈ విషయం చెప్పారు. అయితే, సర్జరీ అనంతరం గుడ్డి దేవి చికిత్స పొందుతూ మరణించింది. దీనిపై ఆమె కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యంపై గుడ్డి దేవి తనయుడు కుల్దీప్ ఆస్పత్రి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. తమపై ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రభావం ఉండబోదని ఆస్పత్రి యాజమాన్యం తమతో చెప్పినట్లు కుల్దీప్ మీడియాకు వివరించారు. వైద్యుల నిర్లక్ష్యంపై కుల్దీప్ పానిపట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.బీఎన్ఎస్ సెక్షన్స్ 106, 318 (4), 351 (2) కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలపై విచారణ జరుపుతున్నామని, విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. గుడ్డిదేవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరమే ఆమె మరణానికి గల కారణం తెలుస్తుందని, ఆపై తగిన చర్యలుతీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# ఇండియన్ ఎయిర్‌బేసెస్‌కు దగ్గరలో ఫైటర్ జెట్లను మోహరించిన చైనా




**భారత్ :** భారత సరిహద్దు కు సమీపంలో చైనా తన సైనిక కదలికలను మరోసారి ముమ్మరం చేసింది. తన అత్యాధునిక 'జే-20' 'మైటీ డ్రాగన్' స్టెల్త్ ఫైటర్ జెటలో కనీసం 11 విమానాలను భారత్‌కు సమీపంలోని రెండు కీలక వైమానిక స్థావరాల్లో మోహరించారు. జూన్ చివరి వారం, జూలై ప్రారంభంలో చేపట్టిన ఈ మోహరింపులకు సంబంధించిన వివరాలు కమర్షియల్ శాటిలైట్ చిత్రాల ద్వారా వెలుగులోకి వచ్చాయి.జూలై 9వ తేదీ నాటి ఉపగ్రహ చిత్రాల ప్రకారం.. జిన్‌జియాంగ్‌లోని హోటన్ ఎయిర్‌బేస్‌లో ఏడు జే-20 జెట్లు ఒకేచోట మోహరించి ఉన్నాయి. ఈ వైమానిక స్థావరం లడఖ్‌లోని లేహ్‌కు 389 కిలోమీటర్ల దూరం లో ఉండగా.. భారత వాయుసేనకు వ్యూహాత్మకంగా కీలకమైన దౌలత్ బేగ్ ఓల్డీ ఎయిర్ ఫీల్డ్‌కు కేవలం 245 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఒకే స్థావరంలో ఇన్ని జే-20 జెట్లు కనిపించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు టిబెట్‌లోని డామ్‌క్సంగ్ ఎయిర్‌బేస్‌లో మరో నాలుగు జే-20 జెట్లను గుర్తించారు.ఈ స్థావరం అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌కు సుమారు 344 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ పరిణామాలపై మాజీ ఫైటర్ పైలట్ సమీర్ జోషి విశ్లేషిస్తూ.. 'ఎత్తయిన పీఠభూమి ప్రాంతాల్లో ఐదో తరం ఫైటర్ జెట్లను నడపడం చైనా వాయుసేనకు ఇప్పుడు ఒక సాధారణ ప్రక్రియగా మారింది. ఇది కేవలం హెచ్చరిక మాత్రమే కాదు. భారత వాయుసేన ఇకపై ఉత్తర సరిహద్దులో స్టెల్త్ విమానాల ముప్పును ఒక ప్రామాణిక సవాలుగా పరిగణించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కౌంటర్-స్టెల్త్ సెన్సార్లు, సమీకృత వాయు రక్షణ వ్యవస్థల అవసరం ఎంతైనా ఉంది' అని పేర్కొన్నారు.

# నీట్ ఆందోళనలో తీవ్రంగా గాయపడ్డ యువతి ఆరోగ్య పరిస్థితిపై కీలక అప్‌డేట్



**ఢిల్లీ:** సీజేపీ ఆందోళన సందర్భంగా గాయపడ్డ యువతి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఈ మేరకు ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి యాజమాన్యం ప్రకటన చేసింది. జూలై 20న ఢిల్లీ లో సీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో ఇటు విద్యార్థులు, ఉద్యమకారుల తోపాటు పోలీసులు, భద్రతా సిబ్బంది గాయపడ్డారు. 65 మంది వరకు విద్యార్థులు గాయపడగా, 130 వరకు భద్రతా సిబ్బంది గాయపడ్డారు.వీరిలో 21 ఏళ్ల ఒక విద్యార్థిని తీవ్ర గాయాలపాలైంది. ఆమెకు ఢిల్లీలోని ఆంఎంఎల్ (డాక్టర్ రామ్ మనోహర్ లోహియా) ఆస్పత్రిలో చికిత్స అందుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితిపై తాజాగా ఆర్ఎంఎల్ ఆస్పత్రి యాజమాన్యం ప్రకటన చేసింది. ఆమెకు ప్రస్తుతం వెంటిలేటర్ తొలగించినట్లు వెల్లడించింది. ప్రస్తుతం తను సొంతంగానే శ్వాస తీసుకుంటోందని, నెమ్మదిగా కోలుకుంటుందని తెలిపింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ప్రకటించింది. తీవ్రగాయాలపాలైన ఆమెకు మొదట వెంటిలేటర్ ద్వారా వైద్యం అందించారు. ఐదు రోజుల క్రితమే వెంటిలేటర్ తీసేసినట్లు ఆస్పత్రి తెలిపింది. ప్రస్తుతం ఆమె స్పృహలోనే ఉందని, తమ సూచనలకు స్పందిస్తోందని ప్రకటనలో తెలిపారు. గత మూడు రోజులుగా ఆమెకు నోటి ద్వారా ఆహారం అందిస్తున్నామని, నిరంతరం యువతి ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తున్నామన్నారు.వివిధ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్యబృందం అవసరమైన చికిత్స అందించి, కోలుకునేలా చేస్తున్నారని తెలిపింది. ఇక, సీజేపీ ఆందోళనల్లో పాల్గొని గాయాలపాలైన ఇతరులకు కూడా చికిత్స అందుతోంది. ఈ ఆందోళనలు, హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు 15కుపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు సమాచారం. జంతర్‌మంతర్ వద్ద ఇప్పటికీ రోజుకు 10, 000 మంది వరకు గుమిగూడుతున్నట్లు పోలీసులు చెప్పారు. ఇదే సమయంలో ఎలాంటి ఘర్షణ వాతావరణం చెలరేగకుండా ఉండటానికి 3,000 మంది భద్రతా సిబ్బంది నిరంతరం అక్కడ పని చేస్తున్నారు.


# మతం మారితే ఎస్సీ హోదా పోయినట్టే స్పష్టంచేసిన సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** షెడ్యూల్డ్ కులాల కు చెందిన వ్యక్తి ఇతర మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా తక్షణమే రద్దవుతుందని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలను కాదని క్రిస్టియానిటీ లేదా ఇతర మతాలను స్వీకరించిన వ్యక్తులకు ఎస్సీ రిజర్వేషన్లు, కుల ధ్రువీకరణ పత్రాలు చెల్లవంటూ గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. 1950 నాటి రాజ్యాంగ ఉత్తర్వుల ప్రకారం.. హిందూ, సిక్కు, బౌద్ధ మతస్థులు మాత్రమే ఎస్సీ హోదా కు అర్హులని, మతం మారిన మరుక్షణమే ఎస్సీ హోదా, దాని ఆధారిత ప్రయోజనాలు ముగుస్తాయని స్పష్టంచేసింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎలాంటి పొరపాటు లేదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. పునఃపరిశీలన పిటిషన్‌ను తోసిపుచ్చింది.ఒకవేళ ఎవరైనా తిరిగి ఎస్సీ హోదాను పొందాలంటే రాజ్యాంగం నిర్దేశించిన మూడు ప్రధాన నిబంధనలకు (పుట్టుకతో ఎస్సీ అయి ఉండటం, స్వచ్ఛందంగా తిరిగి సొంత మతంలోకి రావడం, మూల కుల సమాజం వారిని ఆమోదించడం) కట్టుబడి ఉండాలని ధర్మాసనం పేర్కొన్నది.


సుప్రీంకోర్టు వెలువరించిన ఈ కీలక తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వేషన్ విధానాలు, మత మార్పిడి వ్యవహారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

# అమెరికా ఫుడ్ ఫెస్టివల్‌లో కాల్పుల కలకలం ఇద్దరు మృతి




**అమెరికా:** అమెరికాలో కాల్పులు కలకలం సృష్టించాయి. వాషింగ్టన్‌లోని సియాటెల్ నగరంలో నిర్వహిస్తున్న ప్రముఖ 'బైట్ ఆఫ్ సియాటెల్' ఫుడ్ ఫెస్టివల్‌లో దుండుగులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మృతిచెందగా.. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని హార్బర్ వ్యూ మెడికల్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, క్షతగాత్రుల్లో రెండేళ్ల బాలుడు కూడా ఉండటం గమనార్హం.సియాటెల్‌లో బైట్ ఆఫ్ సియాటెల్ పేరిట ప్రతి ఏటా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం 1982 నుంచి ఆనవాయితీగా వస్తోంది ఈ సందర్భంగా వందలాది ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, మ్యూజిక్ ఈవెంట్లు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు సుమారు 3.5 లక్షల మంది హాజరవుతుంటారు. ఎప్పటిలాగే ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఈవెంట్ నిర్వహిస్తుండగా వేదిక లోపలి నుంచి పలుమార్లు తుపాకీ పేలుడు శబ్దం వినిపించింది. దీంతో ప్రాణభయంతో జనాలు బయటకు పరుగులు తీయగా.. అక్కడ అంతా అస్తవ్యస్తంగా మారింది.అయితే సియాటెల్ సెంటర్‌లో కాల్పుల ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లవద్దని హెచ్చరించారు. ఘటనకు సంబంధించి ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని వెల్లడించారు.

# ఉక్రెయిన్‌కు తగిన శాస్తి చేస్తాం ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్



**పశ్చిమాసియా:** కాస్పియన్ సముద్రం లో ప్రయాణిస్తున్న తమ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ బలగాలు జరిపిన దాడిలో ఒక నావికుడు ప్రాణాలు కోల్పోగా, మరో నావికుడు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ఈ దాడిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ దేశ భద్రతను ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఎంతటి కఠిన చర్యలకైనా వెనకాడబోమని స్పష్టం చేసింది. ఈ చర్యకు పాల్పడిన ఉక్రెయిన్‌కు రాబోయే రోజుల్లో తగినశాస్తి జరుగుతుందని, యుద్ధం మరింత ముదరకుండా చూడాలంటే కీవ్ వైఖరిని ఐరోపా దేశాలు వెంటనే అడ్డు కోవాలని డిమాండ్ చేసింది.పశ్చిమాసియాలో ఇప్పటికే యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తమకు రష్యా-ఉక్రెయిన్ పోరుతో ఎలాంటి సంబంధం లేదని ఇరాన్ పదేపదే చెబుతున్నప్పటికీ.. రష్యా నుంచి ఇరాన్ శాటిలైట్ సమాచారాన్ని పొందుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. గల్ఫ్ ప్రాంతాలు అమెరికా మిలిటరీ స్థావరాలపై రష్యా సేకరించిన ఉపగ్రహ చిత్రాలను ఇరాన్ తన దాడుల కోసం వాడుకుంటోందని వ్యాఖ్యానించారు. అమెరికా విధించిన ఆంక్షలవల్ల చైనా తదితర దేశాల నుంచి వస్తువుల రవాణాకు ఇరాన్‌కు ఈ కాస్పియన్ సముద్ర మార్గమే దిక్కుగా మారింది. అలాంటి కీలకమైన దారిలో నౌకపై దాడి జరగడం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది.ఇదిలావుంటే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తోపాటు చెర్నిహివ్, ఖార్కివ్ నగరాలపై రష్యా ఆది వారం తెల్లవారుజామున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.

ఏకంగా ఏడు బాలిస్టిక్ మిస్సైళ్లు 136 ఆత్మాహుతి డ్రోన్లతో రష్యా వైమానిక దాడికి తెగబడినట్లు ఉక్రెయిన్ ఆర్మీ వెల్లడించింది. ఈ దాడిలో ఆరుగురు అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

# యూరోప్‌లో వేగంగా విస్తరిస్తున్న కార్చిచ్చు వాతావరణ మార్పులే కారణమా



**మాడ్రిడ్:** యూరోప్‌లో హీట్‌వేవ్ వల్ల కార్చిచ్చువిస్తరిస్తోంది. స్పెయిన్, ఫ్రాన్ దేశాల్లో అడువులు శరవేగంగా అంటుకుంటున్నాయి. మంటలు కూడా దట్టంగా వ్యాపిస్తున్నాయి. ఈసారి వేసవి కాలంలో.. దావానలం వ్యాపిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. భీకరంగా ఎగిసిపడుతున్న కార్చిచ్చును అదుపు చేయడం ఫైర్‌ఫైటర్లకు కష్టంగా మారుతోంది. అయితే వెదర్‌లో వస్తున్న మార్పుల వల్లే ఈ సమస్య ఉత్పన్నం అయినట్లు తెలుస్తోంది.

వాతావరణ మార్పులు యూరోప్ దేశాలను దహించి వేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి ఈసారి చలి కాలంలో యూరోప్ దేశాల్లో కావాల్సినంత వృక్ష సంపద పెరిగింది. అయితే ఆ తర్వాత వసంత రుజువు చాలా పొడిగా ఉండిపోయింది. దీనికి తోడు వేసవి కాలం ముందే వచ్చేసింది. ఆ తర్వాత పదేపదే హీట్‌వేవ్స్ రావడంతో.. ఆ వృక్ష సంపద చాలా త్వరగా ఎండిపోయిందని, దాంతో కార్చిచ్చు కూడా వేగంగా విస్తరిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు.

గడ్డి, ఆకులు, చిన్నపాటి కొమ్మలు చాలా వేగంగా అంటుకుంటున్నాయి. చాల రోజుల నుంచి వేడి ఉష్ణోగ్రతలు ఉండడం వల్ల వాతావరణంలో తేమ కోల్పోయింది. దీంతో చెట్లు ఈజీగా మంటకు అంటుకునే రీతిలో తయారై ఉంటాయని భావిస్తున్నారు. వీటికి తోడు బలమైన గాలులు, ఆ గాలులు పదేపదే దిశ మారడం వల్ల మంటలు ఊహించని రీతిలో వ్యాప్తి చెందుతున్నట్లు అంచనా వేశారు.

భీకర స్థాయిలో వచ్చే కార్చిచ్చు తన స్వంత గాలులను సృష్టిస్తుంది. ఆ గాలులు మరింత వేడని పుట్టించి.. వేగంగా, బలంగా దావానలం వ్యాప్తి అయ్యేలా చేస్తున్నాయని నిపుణులు అంటున్నారు. యూరోప్‌పై వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువగా ఉందని, దీని వల్లే వేగంగా కార్చిచ్చు విస్తరిస్తోందని, హెక్టార్ల కొద్ది అడవులు తక్కువ సమయంలో దగ్ధం అవుతున్నట్లు అనుమానిస్తున్నారు.ఫ్రాన్స్‌లోని గిరోండే ప్రాంతంలో ఉన్న బోర్డియాక్స్ సిటీలో ప్రస్తుతం తీవ్ర స్థాయిలో దావానలం ఉన్నది. ఆ ప్రాంతానికి చెందిన శాటిలైట్ ఇమేజ్‌లను రిలీజ్ చేశారు. వేల ఎకరాల్లో ఉన్న అటవీ ప్రాంతం కాలిపోతున్నట్లు శాటిలైట్ ఫోటోల ద్వారా గుర్తించారు. రెండు దేశాల్లో ఇప్పటికే 3 లక్షల మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. వేల సంఖ్యలో జనం స్పోర్ట్స్ హాల్స్, ఎగ్జిబిషన్ సెంటర్లలో తలదాచుకుంటున్నారు.గిరోండే ప్రాంతంలో సుమారు 2500 మంది ఫైర్ ఫైటర్లు, 1500 మంది సైనికులు, 1200 మంది పోలీసులు మంటల్ని ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఫ్రాన్స్, స్పెయిన్‌లో వేడి వాతావరణం ఉన్నది. అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో ఆ దేశాల్లో ఇప్పట్లో కార్చిచ్చు అదుపులోకి వచ్చే సూచనలు కనిపించడంలేదు.

# పిల్లలకు వారానికి ఒక్కసారైనా చేపలను తినిపించాలి ఎందుకంటే



చేపలను వారానికి కనీసం ఒక్కసారైనా తినే పిల్లల్లో మేధో సామర్థ్యం మెరుగ్గా ఉండటంతోపాటు మంచి నిద్ర కూడా లభిస్తుందని ఓ అధ్యయనం వెల్లడించింది. పిల్లల మెదడు అభివృద్ధిలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆహారాలను చిన్నప్పటి నుంచే అలవాటు చేయడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. జర్నల్ సైంటిఫిక్ రిపోర్ట్స్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. వారానికి కనీసం ఒకసారి చేపలు తినే పిల్లలు ఐక్యూ పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించే అవకాశము ందని గుర్తించారు. అలాగే చేపలను ఎక్కువగా తినే పిల్లల్లో నిద్ర సంబంధిత సమస్యలు కూడా తక్కువగా కనిపించాయని పరిశోధకులు వెల్లడించారు. చేపల విని యోగం నిద్ర నాణ్యతను మెరుగుపరచడం ద్వారా మెదడు పనితీరుపై సానుకూల ప్రభావం చూపిస్తుందని అధ్యయనం సూచిస్తోంది.

**మెదడు అభివృద్ధికి..**

చేపలతోపాటు కొన్ని ఇతర ఆహారాలు కూడా పిల్లల మెదడు అభివృద్ధికి తోడ్పడతాయి. గింజలు, నట్స్‌లో మెదడు ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా గుమ్మడికాయ గింజల్లో ఉండే జింక్ జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అక్రోట్స్‌లో ఉండే ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును సమర్థవంతంగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు వంటి బెర్రీ పండ్లు కూడా మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చడం వల్ల పిల్లల ఆలోచనా సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడే అవకాశం ఉంటుంది.

**ఆకుకూరలు కూడా..**

ఆకుకూరలు పిల్లలకు అంతగా నచ్చకపోయినా, వాటితో రుచికరమైన వంటకాలు తయారు చేసి ఆహారంలో చేర్చడం మంచిది. వీటిలో ఉండే ఐరన్, విటమిన్ ఇ, విటమిన్ కె, విటమిన్ బి9 (ఫోలేట్) వంటి పోషకాలు మెదడు కణాల అభివృద్ధికి అవసరమవుతాయి. టమాటాల్లో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ మెదడు కణాలు దెబ్బతినే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది..

## నోరు దంతాల సమస్యలు ఉన్నవారు వీటిని ఉపయోగించండి
# ఎంతో ఉపశమనం లభిస్తుంది



మన నోటి ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యానికి అద్దం పడుతుంది. దంతాలు బలహీనపడటం, పిప్పి దంతాలు, దంతాలపై మంకలు, దంతాల సున్నితత్వం (టూత్ సెన్సిటివిటీ) వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా చల్లని లేదా వేడి ఆహారం తిన్నప్పుడు దంతాలలో ఒక్కసారిగా నొప్పి లేదా జలదరింపు అనిపించడం దంతాల సున్నితత్వానికి సంకేతం. అయితే కొన్ని సాధారణ జాగ్రత్తలను పాటించడం ద్వారా ఈ సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అమ్లం (ఆసిడిటీ) ఎక్కువగా ఉండే ఆహారాలు, పానీయాలను అధికంగా తీసుకోవడం తగ్గించాలి. ఇవి దంతాలపై ఉండే ఎనామెల్‌ను క్రమంగా దెబ్బతీసి సున్నితత్వాన్ని పెంచే అవకాశం ఉంటుంది. అలాగే ఇలాంటి ఆహారం తీసుకున్న వెంటనే కాకుండా కనీసం 20 నిమిషాల తర్వాత దంతాలను తోమడం మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యలు లేదా యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారు వాటికి సరైన చికిత్స తీసుకోవాలి. కడుపులోని ఆమ్లం తరచూ నోటిలోకి రావడం వల్ల దంతాలలోని ఖనిజాలు తగ్గి, ఎనామెల్ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీంతో దంతాల సున్నితత్వం మరింత పెరుగుతుంది.

**గ్రీన్ టీ..**

గ్రీన్ టీ తాగడం కూడా దంతాల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం గ్రీన్ టీలో ఉండే కొన్ని సమ్మేళనాలు దంతాల సున్నితత్వాన్ని తగ్గించడంలో సహాయపడే అవకాశం ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. ఉప్పు కలిపిన గోరువెచ్చని నీటితో నోరు పుక్కిలించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నోటిలోని పీహెచ్ స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడి, బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించడంలో తోడ్పడుతుంది. దంతాలను తెల్లగా మార్చే (టీత్ వైటెనింగ్) ఉత్పత్తులు లేదా ఆల్కహాల్ అధికంగా ఉండే మౌత్‌వాష్‌లను తరచూ ఉపయోగించడం తగ్గించాలి. ఇవి కొందరిలో దంతాల సున్నితత్వాన్ని మరింత పెంచే అవకాశం ఉంటుంది. అవసరమైతే సహజ పదార్థాలతో తయారైన ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించడం మంచిది.

**లవంగాలు..**

లవంగం లేదా లవంగ నూనె కూడా దంతాల సున్నితత్వం వల్ల వచ్చే అసౌకర్యాన్ని తాత్కాలికంగా తగ్గించడంలో ఉపయోగపడు తుంది. లవంగంలో ఉండే సహజ సమ్మేళనాలు నొప్పిని తగ్గించే లక్షణాలను కలిగి ఉంటా యి. దంతాల సున్నితత్వం తరచూ వేధిస్తుంటే లేదా నొప్పి ఎక్కువగా ఉంటే ఇంటి చిట్కాలపై మాత్రమే ఆధారపడకుండా దంత వైద్యుడిని సంప్రదించడం అవసరం. సరైన కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా సమస్య మరింత నిపుణులు తెలియజేస్తున్నారు.

## రాత్రిపూట భోజనం చేస్తూ టీవీ లేదా ఫోన్‌ను
# ఎక్కువ సేపు చూస్తున్నారా అయితే జాగ్రత్త



రాత్రి భోజనం చేస్తూనే మొబైల్ ఫోన్, టీవీ లేదా ట్యాబ్లెట్ చూడటం చాలా మందికి రోజువారీ అలవాటుగా మారిపోయింది. అయితే ఈ అలవాటు జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా స్క్రీన్ల నుంచి వెలువడే బ్లూ లైట్ శరీరంలోని జీవ గడియారాన్ని (సర్కేడియన్ రిథమ్) దెబ్బతీసి, ఆహారం జీర్ణమయ్యే విధానాన్ని ప్రభావితం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. మంచి జీర్ణక్రియ కోసం భోజన సమయంలో స్క్రీన్లకు దూరంగా ఉండటం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. పరిశోధనల ప్రకారం, బ్లూ లైట్ కేవలం నిద్ర నాణ్యతను మాత్రమే కాకుండా జీవక్రియపై కూడా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా రాత్రి భోజనం సమయంలో స్క్రీన్ చూస్తూ తినడం అలవాటుగా మారితే శరీరంలోని సహజ జీవ గడియారం గందరగోళానికి గురవుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు క్రమంగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. శరీరంలో జీర్ణక్రియ ఒక నిర్దిష్ట జీవ గడియారం ప్రకారం సాగుతుంది. కానీ భోజనం చేస్తూనే మొబైల్ లేదా టీవీ స్క్రీన్ చూస్తే బ్లూ లైట్ పగలు-రాత్రి సంకేతాలను మెదడుకు తప్పుగా చేరవేస్తుంది. దీనివల్ల శరీరం, మెదడు సమన్వయం దెబ్బతిని జీర్ణక్రియ మందగించే అవకాశం ఉంటుంది.

**అనేక సమస్యలు వచ్చే అవకాశం..**

స్క్రీన్ చూస్తూ భోజనం చేసే సమయంలో చాలామంది తినే సమయాన్ని కూడా నియంత్రించలేరు. ఇష్టమైన వీడియో లేదా సీరియల్ చూస్తూ ఉండటంతో భోజనం ఎక్కువసేపు సాగుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదించి కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. బ్లూ లైట్ ప్రభావంతో మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది. ఇది నిద్రకు అవసరమైన ముఖ్యమైన హార్మోన్. మెలటోనిన్ తగ్గిపోవడం వల్ల నిద్రతోపాటు ఇన్సులిన్, జీవక్రియకు సంబంధించిన ఇతర హార్మోన్ల సమతుల్యత కూడా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. పేగులు, మెదడు మధ్య బలమైన సంబంధం ఉంటుంది. దీనిని గట్-బ్రెయిన్ కనెక్షన్ అంటారు. భోజనం సమయంలో స్క్రీన్‌పై దృష్టి కేంద్రీకరించడం వల్ల మెదడు ఆహారంపై పూర్తిగా దృష్టి పెట్టదు. దీంతో జీర్ణక్రియ సమర్థత తగ్గి ఆహారం సరిగా జీర్ణం కాదు. స్క్రీన్ చూస్తూ తినడం వల్ల చాలామంది తాము ఎంత ఆహారం తింటున్నారో గుర్తించలేరు. దీనిని మైండ్‌లెస్ ఈటింగ్ అంటారు. పరిశోధనల ప్రకారం ఇలా తినేవారిలో అవసరానికి మించి ఆహారం తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు పెరగడం, జీర్ణవ్యవస్థపై అదనపు ఒత్తిడి పడటం వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే ఆహారాన్ని సరిగా నమలకుండా మింగడం కూడా సాధారణంగా కనిపిస్తుంది.

**జీర్ణక్రియపై ప్రభావం..**

మెదడు పూర్తిగా స్క్రీన్‌పై దృష్టి పెట్టినప్పుడు లాలాజలం ఉత్పత్తి తగ్గుతుంది. దీంతో జీర్ణ ఎంజైమ్‌లు సమర్థంగా పనిచేయలేక ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ మందగిస్తుంది. అధ్యయనాల ప్రకారం బ్లూ లైట్ ప్రభావం జీవక్రియను ఆలస్యం చేయడమే కాకుండా హార్మోన్ల సహజ చక్రాన్ని కూడా దెబ్బతీస్తుంది. అలాగే భోజనం సమయంలో దృష్టి మరలడం వల్ల ఎక్కువ కేలరీలు తీసుకోవడం, జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. రాత్రి భోజనం త్వరగా చేయడం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నిద్రపోయే సమయానికి కనీసం మూడు గంటల ముందు భోజనం ముగిస్తే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు శరీర జీవ గడియారం సక్రమంగా పనిచేస్తుంది. రాత్రి వేళ బ్లూ లైట్ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఆలస్యంగా భోజనం చేయడం, స్క్రీన్ చూస్తూ తినడం వల్ల కొవ్వు నిల్వలు పెరిగే ప్రమాదం కూడా ఉంటుంది.

**డిన్నర్ అలవాట్లను మార్చాలి..**

భోజనం చేసిన తర్వాత తరచూ కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్, మల విసర్జనలో అసమానతలు, రాత్రివేళ మళ్లీ ఆకలి వేయడం వంటి సమస్యలు కనిపిస్తే డిన్నర్ అలవాట్లను ఒకసారి పరిశీలించుకోవాలి. జీర్ణక్రియను మెరుగుపరచాలంటే భోజనం సమయంలో మొబైల్, టీవీ వంటి స్క్రీన్లను పూర్తిగా పక్కన పెట్టాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి భోజనం చేయడం, ఆహారాన్ని నెమ్మదిగా బాగా నమిలి తినడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా రోజుకు కనీసం 20 నుంచి 30 నిమిషాలు స్క్రీన్-ఫ్రీ మీల్ పాటించడం ద్వారా జీర్ణవ్యవస్థపై పడే ప్రతికూల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

## ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించడంలో ఎంతో
# మేలు చేసే జీలకర్ర అధ్యయనంలో వెల్లడి



కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) సమస్య భారత్‌లో వేగంగా పెరుగుతోంది. భారతీయ వైద్య పరిశోధనా మండలి అంచనాల ప్రకారం దేశంలో సుమారు 16 నుంచి 32 శాతం మంది ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. అంటే దాదాపు 12 కోట్ల మందిపై ఈ సమస్య ప్రభావం చూపుతోంది. జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులే దీనికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆరోగ్యకరమైన ఆహారం, సహజ పద్ధతులపై ఆసక్తి పెరుగుతోంది. వాటిలో జీలకర్ర నీరు (జీరా వాటర్) కూడా ఒకటి. కొన్ని అధ్యయనాలు జీలకర్రలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో తోడ్పడతాయని సూచిస్తున్నాయి. అయితే ఇది చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవాలి. అధ్యయనాల ప్రకారం, జీలకర్రలోని కొన్ని సహజ సమ్మేళనాలు కాలేయ ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడం, కొవ్వు జీవక్రియను సమతుల్యం చేయడం, ఫ్యాటీ లివర్ ప్రారంభ దశలో కొంత ప్రయోజనం కలిగించడంలో సహాయపడతాయి. అయితే ఇవి వైద్య చికిత్సతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించినప్పుడే మెరుగైన ఫలితాలు ఇస్తాయి.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

జీలకర్ర నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జీలకర్రలోని పదార్థాలు జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును ప్రోత్సహించడం ద్వారా కొవ్వులు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. కొన్ని పరిశోధనలు జీలకర్ర నీరు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో, శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. అలాగే ఫాస్టింగ్ షుగర్ స్థాయిలను నియంత్రించడం, బరువు తగ్గడంలో కూడా కొంత మేర ఉపయోగపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించి కణాల రక్షణకు తోడ్పడ తాయి. అలాగే మెటబాలిక్ సిండ్రోమ్‌కు సంబంధించిన కొన్ని సూచికలను మెరుగుపరచడంలో కూడా పాత్ర పోషిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. జీలకర్ర నీరు కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. రోజుకు సుమారు 3 గ్రాముల జీలకర్రను మూడు నెలల పాటు తీసుకున్న వారిలో శరీర కొవ్వు, నడుము చుట్టుకొలత, కొలెస్ట్రాల్ స్థాయిల్లో మెరుగుదల కనిపించినట్లు కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి.

**ఉదయం తాగితే..**

ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీరు తాగితే అందులోని ప్రయోజనకర సమ్మేళనాలు శరీరానికి బాగా అందుతాయి. దీంతో పోషకాలు సులభంగా లభించడంతోపాటు జీవక్రియ వేగంగా ప్రారంభమవుతుంది. అలాగే పేగులు, కాలేయం మధ్య సమన్వయం మెరుగుపడటానికి కూడా ఇది తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. జీలకర్ర నీటిని తయారు చేయడం చాలా సులభం. ఒక టీస్పూన్ జీలకర్రను రాత్రంతా నీటిలో నానబెట్టాలి లేదా నీటిలో మరిగించి ఉదయం గోరువెచ్చగా తాగాలి. ఇందులో చక్కెర కలపకుండా తీసుకోవడం మంచిది. చక్కెర కలిపితే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉండటంతో ఆశించిన ప్రయోజనాలు తగ్గిపోతాయి.

**ఈ సమస్యలు ఉంటే..**

అయితే జీలకర్ర నీటిని అధికంగా తీసుకోవడం మంచిది కాదు. మోతాదుకు మించి తీసుకుంటే జీర్ణ సంబంధిత అసౌకర్యాలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గర్భిణులు, ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ ఉన్నవారు వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవాలి. అలాగే ఫ్యాటీ లివర్ తీవ్ర దశల్లో ఉన్నవారికి ఇది చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని తగ్గించాలంటే సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, మద్యం పరిమితం చేయడం వంటి జీవనశైలి మార్పులు తప్పనిసరి. అలాగే శుద్ధి చేసిన చక్కెర, మైదా వంటి రిఫైన్డ్ కార్బోహైడ్రేట్ల వినియోగాన్ని తగ్గించడం కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. జీలకర్ర నీరు ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటిగా ఉపయోగపడుతుంది. అయితే ఇది ఫ్యాటీ లివర్‌ను పూర్తిగా నయం చేసే మందు కాదు. ఇప్పటికే ఫ్యాటీ లివర్ ఉన్నవారు లేదా ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు దీనిని రోజువారీ అలవాటుగా మార్చే మంచిది.

# తోటకూర గారెలు



శనగపప్పు ఒక కప్పు, మినుప పప్పు: అర కప్పు, తరిగిన తోటకూర ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, ఉప్పు: తగినంత, వెల్లుల్లి: నాలుగు రెబ్బలు, జీలకర్ర: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం**శనగపప్పు, మినుప పప్పును బాగా కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. నానిన పప్పుల్ని బరకగా, గట్టిగా గ్రైండ్ చేసుకోవాలి. ఒక గిన్నెలో పప్పు ముద్ద, తోటకూర తరుగు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, దంచిన వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు వేసి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నూనెపోసి, బాగా వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసు కుని అర చేతిలో గారెల్లా ఒత్తి నూనెలో దోర గా కాల్చుకుంటే వేడివేడి తోటకూర గారెలు సిద్ధం.

# కాఫిర్ కూతురి కోసం మతాన్ని ఎదురించిన తండ్రి కథ

క్యా జాఫర్ సాబ్! ఆప్ ఖురాన్ మూ జుబాని బోల్‌నేవాలా ఏక్ షరీఫ్ ఆద్మీ హై! క్ష్యు ఆప్ కాఫిర్ కె సాత్ దేకర్ ఆప్ బి కాఫిర్ బన్ నా చాహతేహై క్యా (అన్య మతస్తులకు సహకరించి ద్రోహిగా మారుతావా)" అన్నాడు. దైవ ప్రసంగం తర్వాత ప్రశాంత వాతావరణంలో ఇమామ్ గారి నుంచి కటువుగా వచ్చిన ప్రశ్న అది.నన్ను ప్రశ్నించమని అడిగిన వారు నాసమాధానం కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. బహుశా వారి క్రోధపు చూపులకు శక్తి ఉంటే అవి నన్ను దహించి బూడిద చేసేవి.మనను అర్థం చేసుకోని వాళ్లతో వాదన కన్నా, కొన్నిసార్లు మౌనంగా ఉండటమే మంచిదనుకొని, నా అంతరాత్మకు విరుద్ధంగా మౌనంగా తల వంచుకున్నాను.

"క్యా జాఫర్ సాబ్ బోలో మళ్లీ ప్రశ్నించాడు ఇమామ్ సాబ్.చిన్నప్పుడు చదివిన 'ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటి కా మాటలాడి' పద్యం గుర్తొచ్చి..'మై కోషిష్ కరుంగా ఇమామ్ సాబ్" అన్నాను, అక్కడి వాతావరణాన్ని తేలిక చేయడానికన్నట్లు."జావో... జాకే ధూండ్‌కర్ లావో జీ" ఇమామ్ గారి ఆదేశం విని తలెత్తి చూసాను.నన్ను ప్రశ్నించమన్న వాళ్ల ముఖాలు వెలిగిపోతున్నాయి. ఈ మనుషుల్లో కొందరికి ఇతరుల ఆనందాన్ని లాక్కోవడమే ఎక్కువ సంతోషాన్ని కలిగిస్తుందనుకుంటా! అనిపించి, వారివైపు జాలిగా చూసాను.దేవుడు మనుషులను ప్రేమించడానికి మతాన్ని అనుసరించమన్నాడు, అంటే దైవానికి మతం కన్నా మనుషులంటేనే ఇష్టం కదా! మరి సాటి మనిషిని ప్రేమించిన నేను కాపిర్ అయితే, కుల మతాలకు అతీతంగా అందరినీ ప్రేమించే ఆ సృష్టికర్తను ఏమనాలి? నన్ను నేను సమర్థించుకోడానికి పిచ్చిగా ఆలోచిస్తున్నాను అనిపించింది.=ఇమామ్ సాబ్ గంభీరంగా అడుగులు వేస్తూ మింబర్ దిగి వెళ్లిపోయాడు. నన్ను శత్రువుగా చూసేవాళ్లు నావైపు చులకనగా చూస్తూ హేళనగా మాట్లాడుతూ.."జా.. జా.. కడే హోకర్ క్యా దేఖ్తే హై! జల్దీ జాకర్ అప్నా బేటికో ఘర్ వాపస్ లావో "(నీ బిడ్డను ఇంటికి తెచ్చుకో) అన్నారు.

మౌనంగా మిహ్రాబ్ (మక్కా దిశను సూచించే పవిత్రమైన గూడు) వైపు భక్తిపూర్వకంగా చూసి బైటికి నడిచాను.ఇంటికి వచ్చి, దుకాణం తెరిచి కూర్చున్నాను. ఒకప్పుడు బాగా నడిచిన నా సెకండ్ హ్యాండ్ బుక్స్ బేరం, ఇప్పుడు ఇంటర్నెట్ వలలో చిక్కి కొట్టుమిట్టాడుతోంది. మొబైల్ ఫోన్ కర భూషణం అయ్యాక పుస్తకం చేజారి పోయింది.యత్" అంటూ కుశల ప్రశ్నలు అడిగింది



# గుడ్ న్యూస్ చెప్పిన ఇండియన్ ఆయిల్

## బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్ డెలివరీ



ఎల్పీజీ వినియోగదారులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కొత్త సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'ఇండేన్ ఎక్స్ట్రాలైట్ నౌ ' పేరుతో తేలికైన 10 కిలోల కాంపోజిట్ గ్యాస్ సిలిండర్ ను ప్రవే శపెట్టడంతోపాటు బుక్ చేసిన నాలుగు గంటల్లోనే ఇంటికే డెలివరీ చేసే సేవను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సేవను ఎంపిక చేసిన నాలుగు నగరాల్లో ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది.సంప్రదాయ ఉక్కు సిలిండర్లతో పోలిస్తే కొత్త 10 కిలోల కాంపోజిట్ సిలిండర్ బరువు తక్కువగా ఉంటుంది. దాంతో దాన్ని మోయడం, తరలించడం, వినియోగించడం మరింత సులభమవుతుందని ఇండియన్ ఆయిల్ తెలిపింది. గృహ వినియోగంతోపాటు చిన్న వ్యాపార అవసరాలకు కూడా ఇది అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నది. బుక్ చేసిన నాలుగు గంటల్లోనే సిలిండర్‌ను ఇంటికే అందించేలా కొత్త సేవను రూపొందించింది.ఈ సేవలో వినియోగదారులకు మరికొన్ని సౌకర్యాలు కూడా కల్పించారు. తమకు అనుకూలమైన డెలివరీ సమయాన్ని ఎంచుకునే అవకాశం కల్పించారు. డిజిటల్ విధానంలో సులభంగా బుక్ చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. దాంతో గ్యాస్ బుకింగ్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా మారుతుందని సంస్థ తెలిపింది. ప్రస్తుతం పుణే, గురుగ్రామ్, ఇండోర్, కోయంబత్తూరు నగరాల్లో ఈ కొత్త సేవ అందుబాటులో ఉంది.వినియోగదారుల స్పందనను బట్టి త్వరలో మరిన్ని నగరాలకు విస్తరించనున్నట్లు ఇండియన్ ఆయిల్ వెల్లడించింది. అలాగే 5 కిలోల ఇండేన్ చోటూ సిలిండర్‌కు కూడా నాలుగు గంటల్లో డెలివరీ సేవను విస్తరించింది. చిన్న కుటుంబాలు, విద్యార్థులు, చిరు వ్యాపారులు ఎక్కువగా వినియోగించే ఈ సిలిండర్‌ను కూడా త్వరగా అందించేలా చర్యలు తీసుకుంది.

## పెరిగిన పసిడి ధరలు ప్రస్తుతం మీ నగరంలో ఎలా ఉన్నాయంటే




అంతర్జాతీయ, భౌగోళిక, రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. పసిడి ధరలు పెరు గుదల నమోదు చేశాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవా డలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1, 45,860గా ఉంది.

నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.930 మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1, 33,700గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాములకు రూ.850 మేర పెరిగింది

## ఆగస్టులో ఐపీఓల సందడి




వచ్చే నెలలో క్యాపిటల్ మార్కెట్లో పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)ల సందడి నెలకొననుంది. ఆగస్టులో డజనుకు పైగా కంపెనీలు ఈ ఐపీఓల ద్వారా భారీ మొత్తంలో నిధులు సమీకరించడానికి సిద్ధమయ్యాయి. వీటిలో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ జెప్టో, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ ట్రూహోమ్ ఫైనాన్స్, లాజిస్టిక్స్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్ వంటివి ఉన్నాయి. ఈ ఇష్యూల ద్వారా రూ.25,000 కోట్లకు పైగా నిధులను కంపెనీలు సమీకరించే అవకాశం ఉంది. తాజాగా ఈక్విటీ జారీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా కంపెనీలు ఈ నిధులను సమీకరించనున్నాయని మర్చంట్ బ్యాంకర్లు వెల్లడించారు.అతిపెద్ద ఇష్యూ జెప్టోదే..: ఆగస్టులో ఐపీఓకి వస్తున్న కంపెనీల్లో జెప్టోదే అతిపెద్ద ఇష్యూ. ఐపీఓలో భాగంగా కంపెనీ కొత్త ఈక్విటీ షేర్ల జారీ ద్వారా రూ.8,010 కోట్ల వరకు నిధులు సమీకరించాలని యోచిస్తోంది. అలాగే ట్రూహోమ్ ఐపీఓ ద్వారా రూ.3,000 కోట్ల వరకు సమీకరించనుంది. ఇందులో రూ.1,500 కోట్ల తాజా ఇష్యూతో పాటు ఇదే మొత్తానికి సమానమైన ఓఎఫ్ఎస్ ఉంది. ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎలివేట్ క్యాంపసెస్ మొత్తం ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.2,550 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. షిప్‌రాకెట్ ప్రతిపాదిత ఐపీఓ ద్వారా రూ.2, 342.35 కోట్ల మొత్తాలను సమీకరించాలని యోచిస్తోంది. ఐపీఓకి వస్తున్న ఇతర కంపెనీల్లో ఇన్నోవాటివ్యూ ఇండియా (ఓఎఫ్ఎస్ ద్వారా రూ.2,000 కోట్ల వరకు సమీకరణ), మిల్క్ మిస్ట్ డెయిరీ ఫుడ్స్ (రూ. 1,553 కోట్లు), ధూత్ ట్రాన్స్‌మిషన్, అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఏఆర్‌సీఐఎల్), ఆర్డీ ఇండస్ట్రీస్, గజ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్, రేస్ ఆఫ్ బిలీఫ్, హై-టెక్ ఇంజనీర్స్, శంకేష్ జువెలర్స్, లెర్న్‌ఫ్ల్యూయెన్స్ ఎడ్యుకేషన్ వంటి కంపెనీలు వస్తున్నాయి.సెంటిమెంట్ మెరుగుపడటంతోనే..: మార్కెట్లు గాడినపడటం, ఇన్వెస్టర్ల సెంటిమెంట్ మెరుగుపడటంతో ఇన్నాళ్లు వేచిచూసిన కంపెనీలు ఇప్పుడు తమ ఐపీఓ ప్రణాళికలతో ముందుకు వస్తున్నాయని ఈక్విరస్ క్యాపిటల్ ఎండీ, ఇనట?వ్స్టమెంట్ బ్యాంకింగ్ హెడ్ భవేష్ షా చె ప్పారు. అప్పుడప్పుడు అస్థిరత ఉన్నప్పటికీ భారత ఐపీఓ మార్కెట్‌కు సంబంధించి దీర్ఘకాలిక దృక్పథం బలంగానే ఉందన్నారు.

## దిగి వచ్చిన ముడి చమురు ధరలు సూచీలకు భారీ లాభాలు




అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు దిగివచ్చాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఏకంగా 4.3 శాతం తగ్గి 92 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది. మరోవైపు బ్యాంకింగ్ సెక్టార్, ఎఫ్ఎమ్‌సీజీ రంగాల్లో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపిస్తున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (96.24) బలపడింది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (76,059)తో పోల్చుకుంటే ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ అదే జోరు కొనసాగిస్తోంది. ఉదయం 9:40 గంటల సమయంలో సెన్సెక్స్ 627 పాయింట్ల లాభంతో 76,687 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 176 పాయింట్ల లాభంతో 23,943 వద్ద ఉంది .సెన్సెక్స్, నిఫ్టీలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఒరాకిల్ ఫిన్‌సెర్వ్, కేఫిన్ టెక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్, లారస్ ల్యాబ్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోతీలాల్ ఓస్వాల్, పేటీఎమ్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 488 పాయింట్ల లాభంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 667 పాయింట్ల లాభంతో ఉంది.

## ఈ వారం ఆటుపోట్లలోనే



ఈ వారం భారత స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకులకు లోను కావచ్చు. సైడ్‌వేస్‌లో చలించే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగటం, క్రూడాయిల్ ధరల పెరుగుదల, ఎఫ్ఐఐల పెట్టుబడుల ఉపసంహరణ, వడ్డీ రేట్లపై ఫెడ్ రిజర్వ్ నిర్ణయం వంటి అంశాలు మార్కెట్ల గమనాన్ని ప్రభావితం చేయనున్నాయి. మరోవైపు కంపెనీల త్రైమాసిక ఆర్థిక ఫలితాలు కూడా మార్కెట్లపై ప్రభావం చూపించే వీలుంది. ఈ నేపథ్యంలో మదుపరులు జాగ్రత్తగా ఉండటం మంచిది.

**అదానీ గ్రీన్‌ఎనర్జీ:** ఈ షేరు ప్రస్తుతం సెకండ్ స్టేజ్‌లో ఉంది. ధర అన్ని మూవింగ్ యావరేజ‌సపైనే కదలాడుతోంది. చివరి మూడు నెలల్లో 92 శాతం మేర పెరిగింది. నిఫ్టీతో పోల్చితే జోరును ప్రదర్శిస్తోంది. అయితే ప్రస్తుతం కాస్త దిద్దుబాటుకు లోనైంది. గత శుక్రవారం రూ.1,395 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,370 శ్రేణిలో ఎంటరై రూ.1,640 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.1,340 స్థాయిని కచ్చితమైన స్టాప్‌ల్లసగా పెట్టుకోవాలి.

**ఆర్ఈసీ లిమిటెడ్:** రెండేళ్లుగా ఈ షేరు డౌన్‌ట్రెండ్‌లో పయనిస్తోంది. జీవితకాల గరిష్ఠ స్థాయి నుంచి 51 శాతం మేర దిద్దుబాటుకు లోనైంది. ప్రస్తుతం సెల్లింగ్ పూర్తయినట్టే కనిపిస్తోంది. రూ.300 స్థాయిలో కన్సాలిడేట్ అవుతోంది. 200 రోజుల మూవింగ్ యావరేజీని అధిగమించే అవకాశం కనిపిస్తోంది. రిలేటివ్ స్ట్రెంత్ క్రమంగా పెరుగుతోంది. గత శుక్రవారం రూ.361 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.355 ఎగువన ప్రవేశించి రూ.395/415 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.350 స్థాయిని స్టాప్‌ల్ల?సగా పెట్టుకోవాలి.ఇండియన్ హోటల్స్: జీవితకాల గరిష్ఠం నుంచి 36 శాతం మేర దిద్దుబాటుకు లోనైన ఈ షేరు రూ.560 వద్ద టర్న్ అరౌండ్ అయ్యింది. చివరి రెండు నెలల్లోనే 27 శాతం మేర పెరిగింది. నిఫ్టీతో పోల్చితే రిలేటివ్ స్ట్రెంత్ మెరుగ్గా ఉంది. గత శుక్రవారం రూ.727 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.720 శ్రేణిలో ప్రవేశించి రూ.810 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.700 స్థాయిని స్టాప్‌ల్లసగా పెట్టుకోవాలి.

**పీఎఫ్‌సీ:** ఈ ఏడాది ఆరంభం నుంచి ఈ షేరు అప్‌ట్రెండ్‌లో కొనసాగుతోంది. రూ.486 వద్ద తాజా గరిష్ఠాన్ని నమోదు చేసిన తర్వాత 17 శాతం మేర దిద్దుబాటుకు లోనైంది. ఇప్పుడు 200 రోజుల మూవింగ్ యావరేజీ వద్ద మద్దతు తీసుకుని పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. గత శుక్రవారం రూ.411 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.400 ఎగువ శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.480 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.385 స్థాయిని స్టాప్‌ల్లసగా పెట్టుకోవాలి.

# ఐటీ షేర్లతో మార్కెట్ జోష్

## వరుస నష్టాలకు బ్రేక్




వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్ల పాటు నష్టాలను చవిచూసిన దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం బలంగా పుంజుకున్నాయి. కొనుగోళ్లు ఊపందుకోవడంతో ప్రధాన సూచీలన్నీ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 776.01 పాయింట్లు ఎగబాకింది. నిఫ్టీ 228.5 పాయింట్లు పెరిగి 24 వేల మార్కుకు చేరువైంది. ప్రపంచ మార్కెట్ ర్యాలీ సహా అమెరికా, ఇరాన్‌లు సైనిక దాడులను నిలిపివేస్తామనే నిర్ణయం నేపథ్యంలో ముడి చమురు ధరలు తగ్గడంతో భారత ఈక్విటీలు ఈ వారాన్ని బలంగా ప్రారంభించాయి.ఐటీ, మీడియా, రియాల్టీ, ఆటో, ఫార్మా రం గాల షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌కు ప్రధాన బలంగా నిలిచాయి. ఇక రంగాల వారీగా చూస్తే.. నిఫ్టీ మీడియా సూచీ 2.50 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. మరో వైపు.. నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ మాత్రం స్వల్ప నష్టం(0.12శాతం)తో ముగిసింది. నిఫ్టీ సూచీలో ఎటర్నల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్ షేర్లు గరిష్ఠ లాభాలను నమోదు చేయగా.. ఓఎన్‌జీసీ, సిప్లా, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచడీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ఒత్తిడికి లోనై నష్టాలను చవిచూశాయి.అటు.. విదేశీ మారకద్రవ్య మార్కెట్లో రూపా యి కూడా బలపడింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి 68 పైసలు పెరిగి డాలర్‌కు ?95.89 వద్ద ముగిసింది. గత ట్రేడింగ్ సెషన్‌లో రూపాయి 96.57 వద్ద ముగిసింది.

## జెన్ టెక్నాలజీస్ నుంచి మ్యాన్ పోర్టబుల్ యాంటీ డ్రోన్ సిస్టమ్



హైదరాబాద్‌కు చెందిన జెన్ టెక్నాలజీస్.. తన స్వదేశీ రక్షణ సాంకేతిక పరిజ్ఞాన పోర్ట్‌ఫోలియోను మరింతగా విస్తరించింది. ఇందులో భాగంగా దేశంలో తొలి హై-ఆల్టిట్యూడ్ మ్యాన్-పోర్టబుల్ యాంటీ-డ్రోన్ సిస్టమ్ (ఎంపీఏడీఎస)ను ఆవిష్కరించింది. పర్వత ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహించే దళాలకు రక్షణ కల్పించడానికి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేలిక పాటి కౌంటర్-యూఏఎస్ సొల్యూషన్ ఇదని కంపెనీ పేర్కొంది. సంప్రదాయ వాహనాలపై అమర్చే వ్యవస్థలు వినియోగించడం సాధ్యం కాని భూభాగాల్లో వేగంగా మోహరించడానికి ఈ మ్యాన్ పోర్టబుల్ యాంటీ డ్రోన్ వ్యవస్థను రూపొందించినట్టు తెలిపింది. అధునాతన రేడియో ఫ్రీక్వెన్సీ (ఆర్ఎఫ్) డిటెక్షన్, ఇంటెలిజెంట్ డేటా ఫ్యూజన్, ఓమ్ని డైరెక్షనల్ జామింగ్ సాంకేతికత ఇందులో ఉన్నట్టు పేర్కొంది. ఇది 24 గంటలూ అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ పని చేస్తుందని, ఈ వ్యవస్థను సైనికులు, ఆల్ టెరైన్ వెహికిల్స్ (ఏటీవీ), అన్‌మ్యాన్డ్ గ్రౌండ్ వెహికిల్స్ (యూజీవీ) ద్వారా సులభంగా తీసుకెళ్లవచ్చని వివరించింది.

## అధిక కెఫీన్ కలిగిన ఆ పానీయాలకు ఎనర్జీ డ్రింక్ అనే పదం వాడొద్దు ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆదేశం





అధిక కెఫిన్ కలిగిన పానీయాలను ఎనర్జీ డ్రింక్స్ గా ప్రచారం చేయవద్దని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ కీలక ఆదేశాలు జారీచేసింది. పెప్సీ రెడ్ బుల్ మాన్‌స్టర్ బెవరేజ్, రిలయన్స్, హెల్ ఎనర్జీ వంటి ప్రముఖ కంపెనీలు తమ ఉత్పత్తుల లేబుళ్ల నుంచి 'ఎనర్జీ డ్రింక్' అనే పదాన్ని, దానికి సంబంధించిన వర్ణనలను 90 రోజుల్లోగా తొలగించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది.భారత్‌లో 'ఎనర్జీ డ్రింక్స్' పేరిట విక్రయిస్తున్న ఉత్పత్తులకు సంబంధించి ఎటువంటి అధికారిక ప్రమాణాలు లేవని పేర్కొన్నది. 'శరీరానికి, మనసుకు ఉత్తేజాన్ని ఇస్తుంది' లేదా 'శారీరక బలహీనతను తగ్గిస్తుంది' వంటి ప్రకటనలు వినియోగదారులను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడింది. బ్రాండింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్న ఆరోపణలతో గతంలోనే రెడ్ బుల్, పెప్సీకోకు చెందిన స్టింగ్, రిలయన్స్ క్యాంపా ఎనర్జీ వంటి బ్రాండ్‌లకు సంస్థ నోటీసులు జారీచేసింది.ఇటీవల పరిశ్రమ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో రజిత్ పున్హానీ ఈ అంశంపై స్పష్టతనిచ్చారు. ఈ క్రమంలో నిబంధనలకు కట్టుబడి ఉంటామని కంపెనీలు అంగీకరించడంతో, లేబుళ్లు మార్పునకు సంబంధించి ప్రభుత్వం 90 రోజుల గడువు ఇచ్చింది. దేశీయంగా ఎనర్జీ డ్రింక్స్ మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా 2017లో పెప్సీ కంపెనీ తక్కువ ధరకే 'స్టింగ్' బ్రాండ్‌ను పరిచయం చేయడంతో యువతలోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ వీటికి ఆదరణ గణనీయంగా పెరిగింది.యూరోమానిటర్ అంచనాల ప్రకారం.

. 2028 నాటికి భారత ఎనర్జీ డ్రింక్స్ మార్కెట్ విలువ 1.6 బిలియన్ డాలర్లకు చేరుకోనుంది.

### రిషబ్ శెట్టి ఛత్రపతి శివాజీ మహారాజ్'లో భూమి పెడ్నేకర్

## యోధురాలి పాత్రలో బాలీవుడ్ బ్యూటీ




పాన్ ఇండియా స్టార్ రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న ప్రతిష్టాత్మక చారిత్రక చిత్రం ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్ పై మరో ఆసక్తికరమైన అప్డేట్ బయటకు వచ్చింది. భారత చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయిన మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితకథ ఆధారంగా ఈ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా హీరోయిన్ ఎంపికకు సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ కీలక పాత్రలో నటించనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఆమె చరిత్రలో తన ధైర్యసాహసాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన బేలవాడి మల్లమ్మ పాత్రను పోషించనుంది. శౌర్యం, త్యాగం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఈ పాత్ర సినిమాలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందని సమాచారం. భూమి పెడ్నేకర్ ఇప్పటివరకు ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఇప్పుడు తొలిసారి ఇలాంటి చారిత్రక యోధురాలి పాత్రలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కాగా, 'కాంతార' సినిమాతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రిషబ్ శెట్టి, ఇప్పుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం ఆయన ప్రత్యే కంగా శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ వ్యక్తిత్వం, యుద్ధ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను తెరపై అత్యంత సహజంగా ఆవిష్కరించేందుకు మేకర్స్ భారీ స్థాయిలో సన్నాహాలు చేస్తున్నారు. దర్శకుడు సందీప్ సింగ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కథ, విజువల్ డిజైన్, యుద్ధ సన్నివేశాలు, సెట్ల రూపకల్పన వంటి అంశాలపై చిత్ర బృందం చాలా కాలంగా కసరత్తు చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటులు అర్జున్ రాంపాల్, వివేక్ ఒబెరాయ్ కూడా కీలక పాత్రలు పోషించనున్నారు. వీరి పాత్రలకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. అయితే చారిత్రక నేపథ్యానికి తగ్గట్టుగా ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని తెలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి కథను ప్రముఖ రచయిత రిషి విర్మాని అందిస్తుండగా, సంగీత బాధ్యతలను జాతీయ అవార్డు గ్రహీత అమిత్ త్రివేది నిర్వహిస్తున్నారు. చారిత్రక చిత్రానికి తగ్గట్టుగా శక్తివంతమైన నేపథ్య సంగీతం, భావోద్వేగభరితమైన పాటలను రూపొందించనున్నట్లు సమాచారం. ఈ ఏడాది చివర్లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రం 202 విడుదల కానుంది.

## మహేంద్రగిరి వారాహి రిలీజ్ డేట్ ఫిక్స్

### ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా పవన్ కళ్యాణ్




సుమంత్ హీరోగా, దర్శకుడు సంతోష్ జాగర్లపూడి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'మహేంద్రగిరి వారాహి' విడుదలకు సిద్ధమైంది. ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్లు, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచిన ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 11న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియే టర్లలో విడుదల చేయనున్నట్లు సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా హీరో సుమంత్ మాట్లాడుతూ, ఈ సినిమా కోసం దాదాపు రెండున్నరేళ్ల పాటు కృషి చేసినట్లు తెలిపారు. మధ్యలో కొన్ని కారణాల వల్ల ప్రాజెక్ట్ ఆలస్యమైనప్పటికీ, చివరకు అనుకున్న స్థాయిలో ప్రేక్ష కుల ముందుకు తీసుకొస్తున్నామని చెప్పారు. కథలో ఎన్నో ఊహించని ట్విస్టులు ఉంటా యని, దర్శకుడు సంతోష్ జాగర్లపూడి ప్రేక్ష కులకు పూర్తిగా కొత్త అనుభూతిని అందించేలా సినిమాను రూపొందించారని అన్నా రు. ఈ సినిమాలో కీలక పాత్ర కోసం నటి ఐశ్వర్యా రాజేశ్‌ను సంప్రదించగా, కథ నచ్చి వెంటనే అంగీకరించారని సుమంత్ వెల్లడించారు. అయితే ఆమె వారాహి అమ్మవారి పాత్రలో కనిపిస్తారా లేక మరో ప్రత్యేకమైన పాత్రలో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తారా అనే విషయాన్ని మాత్రం ఇప్పుడే చెప్పలేమని తెలిపారు. ఆ సర్‌ప్రైజ్‌ను ప్రేక్షకులు థియేటర్లలోనే ఆస్వాదించాలని కోరారు. సినిమా బడ్జెట్ గురించి మాట్లాడుతూ, మొదట రూ.10 కోట్లలో సినిమా పూర్తి చేయాలని భావించామని, కానీ కథకు తగ్గట్టుగా విజు వల్ ఎఫెక్ట్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో ఖర్చు గణనీయంగా పెరిగిందన్నారు. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, ప్రేక్షకులకు గూస్‌బంప్స్ వచ్చేలా విజువల్స్ రూపొందించామని వెల్లడించారు. దర్శకుడు సంతోష్ జాగర్లపూడి మాట్లాడుతూ, ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనను సంప్రదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అధికారికంగా ఖరారైన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. చిత్రంలో ఓ ప్రముఖ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాల పాటు ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారని నిర్మాత మధు వెల్లడించారు. అయితే ఆ స్టార్ హీరో ఎవరు అనే విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచడంతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. ఆ సర్‌ప్రైజ్‌ను త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## 'రాకా'లో అల్లు అర్జున్ వైల్డ్ ఎంట్రీ భారీ యాక్షన్

### ఎపిసోడ్‌తో కొత్త షెడ్యూల్‌కు సిద్ధమైన అట్లీ




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ -- స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఇప్పుడు కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. అట్లీ మార్క్ స్టైలిష్ విజువల్స్, హై వోల్టేజ్ యాక్షన్‌తో బన్నీ ఎంట్రీ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించని వైల్డ్ అండ్ రగ్గడ్ లుక్లో కనిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇంట్రడక్షన్ సీన్‌లో ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ స్టైల్ అభిమానులను ఆశ్చర్యపరిచేలా ఉంటాయని సమాచారం. 'పుష్ప' తర్వాత మరోసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో బన్నీ కనిపించనున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'రాకా'లో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. ముగ్గురు స్టార్ హీరోయిన్లు ఒకే సినిమాలో భాగం కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' కథ మాఫియా ప్రపంచం చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఓ శక్తివంతమైన డాన్ జీవితాన్ని కేంద్రంగా చేసుకుని యాక్షన్, ఎమోషన్స్, థ్రిల్లింగ్ మలుపులతో కథ సాగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అట్లీ తన గత చిత్రాల మాదిరిగానే కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భారీ విజువల్ ట్రీట్‌ను అందించేందుకు సిద్ధమవుతున్నారని సమా చారం. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు అత్యున్నత సాంకేతిక ప్రమాణాలను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ స్టార్‌డమ్, అట్లీ మాస్ టేకింగ్, భారీ తారాగణం, గ్రాండ్ యాక్షన్ సీక్వెన్స్‌లు కలిసి 'రాకా'ను ఇండియన్ సినిమా చరిత్రలో మరో భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా నిలబెట్టేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# నాకు ఎవరేం పని చేసినా నచ్చదంటున్న వెంకీ ఆదర్శ

# కుటుంబం హౌస్ నెం AK47 నుంచి చిట్టిబాబు గ్లింప్స్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి..అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు.తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ కూడా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధి శెట్టి




అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందుకే అన్నీ నేనే చూసుకుం టానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

## రాజకీయాల్లోకి ధనుష్ అభిమానులకు


### ఇచ్చిన పిలుపుతో మొదలైన కొత్త చర్చ



తమిళ స్టార్ హీరో ధనుష్ రాజకీయ రంగ ప్రవేశంపై మరోసారి ఊహాగానాలు జోరందుకున్నాయి. అభిమానులు కేవలం సినిమా వేడుకలు, ఫ్యాన్ షోలు, ఆడియో లాంచ్‌లకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. దీంతో ధనుష్ కూడా త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారనే ప్రచారం తమిళనాట ఊపందుకుంది. రీసెంట్‌గా నిర్వహించిన ఓ బహిరంగ కార్యక్రమంలో అభిమానులను ఉద్దేశించి మాట్లాడిన ధనుష్, తమ ఐక్యతను మంచి పనుల కోసం ఉపయోగించాలని సూచించారు. ఇంతమంది ఒకే వేదికపై కలవడం అంటే దాని వెనుక గొప్ప శక్తి ఉంది. ఆ శక్తికి సరైన దిశను ఇవ్వాలి. కేవలం ఆడియో లాంచ్‌లు, ఫ్యాన్ మీట్‌లకే పరిమితం కాకుండా, ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనండి. మీ ప్రాంతంలో అవసరమైన వారికి మీకు చేతనైన సహాయం చేయండి. మీ పనులు చూసి నేను మరింత గర్వపడేలా చేయండి. మీరు తప్పకుండా అది సాధిస్తారని నాకు నమ్మకం ఉంది అని ధనుష్ అన్నారు. ధనుష్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన రాజకీయాల్లోకి వస్తున్నారనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. ఇటీవల తమిళనాడులో ప్రముఖ నటుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నేపథ్యంలో, ఇప్పుడు ధనుష్ కూడా అదే దారిలో నడవబోతున్నారంటూ అభిమానులు, నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అభిమానులు ధనుష్ చేసిన వ్యాఖ్యలను భవిష్యత్ రాజకీయ ప్రణాళికలకు సంకేతంగా భావిస్తుండగా, మరికొందరు మాత్రం సమాజ సేవపై అవగాహన కల్పించేందుకే ఆయన ఈ పిలుపునిచ్చారని అభిప్రాయపడుతున్నారు. అయితే ధనుష్ రాజకీయాల్లోకి వస్తున్నారనే వార్తలపై ఇప్పటివరకు ఆయన గానీ, ఆయన బృందం గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలు, అభిమానుల ఊహాగానాలకే పరిమితమయ్యాయి. ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్న ధనుష్, అభిమానులను సమాజ సేవ వైపు ప్రోత్సహించిన తీరు మాత్రం అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఆయన రాజకీయ అరంగేట్రంపై స్పష్టత రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## జైనబ్‌పై ట్రోలింగ్‌కు అఖిల్ ఫుల్ స్టాప్

### వయసు మతం కాదు అవే మా బంధానికి బలం



అక్కినేని హీరో అఖిల్ అక్కినేని తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ట్రోలింగ్‌కు తొలిసారి ఘాటుగా స్పందించారు. గతేడాది తన ప్రేయసి జైనబ్‌ని వివాహం చేసుకున్న తర్వాత సోషల్ మీడియాలో ఆమె వయసు, మతంపై వచ్చిన విమర్శలను తాము ఏమాత్రం పట్టించుకోలేదని స్పష్టం చేశారు. ప్రేమ, పరస్పర అవగాహన, ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకమే తమ బంధానికి అసలైన బలమని చెప్పారు. 'లెనిన్' సినిమాతో కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న అఖిల్, ఓ తాజా పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత సోషల్ మీడి యాలో వచ్చిన నెగెటివ్ కామెంట్స్ గురించి అడగగా.. అలాంటి విషయాలకు తాము అసలు ప్రాధాన్యం ఇవ్వలేదని తెలి పారు. కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్ గురించి ఆలోచించాలా లేక జీవితాంతం నాతో ఉండే వ్యక్తితో సంతోషంగా జీవించడం గురించి ఆలోచించాలా నాకు రెండోది ముఖ్యమైంది. అందుకే ట్రోలింగ్‌ను ఎప్పుడూ సీరియస్‌గా తీసుకోలేదు" అని అఖిల్ అన్నారు. పెళ్లికి ముందే తమ జీవితంలో ఇలాంటి విమర్శలు వస్తాయని జైనబ్‌కు చెప్పినట్లు అఖిల్ వెల్లడించారు. నేను నటుడిని. నా జీవితంలోకి వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో విమర్శలు తప్పవు. అందుకు సిద్ధంగా ఉండాలని నేను ముందుగానే చెప్పాను. ఆమె కూడా చాలా పరిణతితో అర్థం చేసుకుంది. వయసు, మతం గురించి వచ్చిన కామెంట్లను ఎంతో పాజిటివ్‌గా తీసుకుంది. అదే నాకు మరింత ధైర్యాన్ని ఇచ్చింది అని తెలిపారు.

తన కెరీర్‌లో అత్యంత క్లిష్టమైన సమయంలో జైనబ్ తనకు అండగా నిలిచిందని అఖిల్ భావోద్వేగంగా చెప్పారు. మేము చాలా సంవత్సరాలుగా కలిసి ప్రయాణిస్తున్నాం. నా జీవితంలో కష్టమైన రోజుల్లో ఆమె నా పక్కనే ఉంది. నాకు కావాల్సిన ధైర్యం, ప్రేమ, మద్దతు ఇచ్చింది. అలాంటి వ్యక్తి నా జీవిత భాగస్వామి కావడం నా అదృష్టం అని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే విమర్శల నుంచి పూర్తిగా రక్షించడం ఎవరికీ సాధ్యం కాదని, కానీ వాటిని ఎలా స్వీకరించాలో జైనబ్‌కు బాగా తెలుసని అఖిల్ చెప్పారు. ఒక భర్తగా నేను తనకు అండగా ఉంటాను. కానీ సోషల్ మీడియాలో వచ్చే ప్రతి కామెంట్‌ను ఆపలేను. వాటిని ఎలా ఎదుర్కోవాలనేది ఆమె పరిణతిపైనే ఆధారపడి ఉంటుంది. ఆ విషయంలో ఆమె ఎంతో మెచ్యూరిటీ చూపించింది. అందుకే మేము ట్రోలింగ్‌ను కూడా ఒక ఆశీ

## పొలిమేర 3 లో యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా

### మైండ్ బ్లోయింగ్ అప్‌డేట్‌తో పెరిగిన అంచనాలు

టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మూడో భాగంలో సీనియర్ నటుడు, 'యాక్షన్ కింగ్' అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన ప్రత్యేక ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది. దర్శకుడు అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన 'మా ఊరి పొలిమేర' ఎలాంటి అంచనాలు లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యంలో మంత్రతంత్రాలు, చేతబడులు, మూఢనమ్మకాల చుట్టూ తిరిగే కథ




ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఈ సినిమాతో హాస్యనటుడు సత్యం రాజేష్ పూర్తి స్థాయి హీరోగా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నటన, కథలోని ట్విస్టులు, థ్రిల్లింగ్ అంశాలు సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. మొదటి భాగం విజయంతో ఉత్సాహంగా రెండో భాగాన్ని థియేటర్ల కోసం భారీ స్థాయిలో రూపొందించారు. 'పొలిమేర 2' విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభించింది. మిస్టరీ, హారర్, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి నిర్మాతలకు లాభాలను తెచ్చిపెట్టింది. ఇప్పుడు మూడో భాగం గత రెండు చిత్రాల కంటే మరింత భారీ స్థాయిలో రూపొం దుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'బ్లాస్ట్' చిత్రంతో అర్జున్ సర్జా మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో మంచి విజయాన్ని అందుకుంది. మరింత బలం చేకూర్చే అంశంగా భావి స్తున్నారు.

## రామాయణ ట్రైలర్ కోసం ఎదురుచూపులు

### స్పైడర్‌మ్యాన్‌తో థియేటర్లలో సందడి చేసే ఛాన్స్

భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రామాయణపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ విజువల్ ఎపిక్‌కు సంబంధించిన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా సినిమా ట్రైలర్ ఎప్పుడు విడుదల అవుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదట 'రామాయణ' ట్రైలర్‌ను జులై 24, 2026న విడుదల చేయనున్నట్లు ప్రచారం జరిగింది. అయితే చివరి నిమిషంలో ఆ ప్లాన్ వాయిదా పడింది. దీంతో ట్రైలర్ ఎప్పుడు వస్తుందన్న ఆసక్తి మరింత పెరిగింది.

తాజా సమాచారం ప్రకారం, ట్రైలర్ విడుదలపై మేకర్స్ కొత్త వ్యూహం సిద్ధం చేస్తు



న్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, జులై 29, 2026న 'రామాయణ' ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో విడుదల చేసే అవకాశాలను మేకర్స్ పరిశీలిస్తున్నారట. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినా సోషల్ మీడియాలో ఈ వార్తలు వేగంగా వైరల్ అవుతూ అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అది మరో భారీ మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111